

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక



శుక్రవారం | 18-09- 2026 | సంపుటి: 17, సంచిక: 167, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

ప్రజల భాగస్వామ్యంతో ప్రపంచం గర్వించే

తెలంగాణ నిర్మిద్దాం

రూ.3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ 2047

ఫ్యూచర్ సిటీతో ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ కేంద్రం : సీఎం రేవంత్ రెడ్డి

రైతు రుణమాఫీ నుంచి మహిళా సాధికారత వరకు.. ప్రజా సంక్షేమమే ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయానికి కొత్త దిశ

72 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు.. యువత భవిష్యత్తుకు స్కిల్స్ యూనివర్సిటీతో బాటలు



హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజాకలం) :

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని నాలుగు కోట్ల మంది ప్రజలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణను నిర్మించేందుకు ప్రజలం దరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమగ్ర అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చేరేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

ప్రజా పాలనే లక్ష్యం: తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం

తరువాయి 2వ పేజీలో...



అన్ని రంగాల్లో అభివృద్ధి

– డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

వ్యవసాయానికి ప్రాముఖ్యత.. రైతుల సంక్షేమానికి వెన్నుదన్ను

హరిత ఇంధన రాష్ట్రంగా తెలంగాణ – ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సిఎం

ఖమ్మం, సెప్టెంబర్ 1(ప్రజా కలం న్యూస్)

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు స్థానిక పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిప్యూటి సీఎం మాట్లాడుతూ, సెప్టెంబర్ 17న భారతదేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య పాలనలోకి అడుగుపెట్టిన తెలంగాణహా 1,000 రోజుల ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీటహా వేసిందన్నారు. ప్రజాస్వామిక స్పేచ్ఛ కోసం ఉద్యమించిన యోధుల వెలకట్టలేని త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం పూర్తి చేసుకున్న పాలనలో పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యతనిచ్చామని డిప్యూటీ సీఎం తెలిపారు.

మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో మహిళలు ఉచిత ఆర్టీసీ ప్రయాణాల ద్వారా రూ. 343.44 కోట్లు ఆదా చేసుకున్నారని వివరించారు.రైతు భరోసా ద్వారా ఖమ్మం జిల్లాలోని 3,41,913 మంది రైతులకు రూ. 427.96 కోట్లు అందించామని, వంట రుణమాఫీ కింద 1,31,760 మంది రైతులకు రూ. 912.61 కోట్ల రుణభారం నుంచి విముక్తి కల్పించామని తెలిపారు. గృహజ్యోతి కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 2.49 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 2030 నాటికి 20,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యంగా తెలంగాణను హరిత ఇంధన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం, పాలేరు లింక్ కాలువ, మున్నేరు–పాలేరు లింక్ కాలువ, జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతం చేశామని తెలిపారు. ఖమ్మం నగరాన్ని వరదల నుంచి రక్షించేందుకు రూ. 525.36 కోట్లతో వరద రక్షణ గోడ నిర్మిస్తున్నామన్నారు.

తరువాయి 2వ పేజీలో...



ప్రజా సంక్షేమం అభివృద్ధే

ప్రజా ప్రభుత్వ లక్ష్యం

– ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు

– వైభవంగా ప్రజాపాలన దినోత్సవం

పెద్దపల్లి,సెప్టెంబర్17:
(ప్రజాకలం జిల్లాప్రతినిది)

ప్రజా సంక్షేమం,అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు.ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుందని,ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు సంక్షేమం,అభివృద్ధి, సామాజిక న్యాయం,పారదర్శక పాలనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పెద్దపల్లి ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణా రావు

తరువాయి 2వ పేజీలో...

ప్రతి కుటుంబానికి సంక్షేమం,

ప్రతి ప్రాంతం అభివృద్ధి

మైనారిటీ వెల్ఫేర్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి అజాహారుద్దీన్

కలెక్టరేట్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాకలం)

ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమం, ప్రతి ప్రాంతానికి అభివృద్ధి చేరేలా ప్రభుత్వం పనిచేస్తోందని మైనారిటీ వెల్ఫేర్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి అజాహారుద్దీన్ వెల్లడించారు. జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజగౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి కె.వై. ప్రసాద్, ఆర్డీవో మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అజాహారుద్దీన్ మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం నిజాం పాలన నుంచి విముక్తి పొంది



భారతదేశంలో అంతర్భాగమైన చారిత్రక రోజుగా సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మంత్రి వివరించారు. రైతు సంక్షేమం, మహిళా సాధికారత, విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక న్యాయం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.తెలంగాణ రైజింగ్-2047 విజన్ ద్వారా 2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ధర్మపురి శ్రీ ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి 2027 గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని రూ.200 కోట్ల నిధులు మంజూరైనట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో 3,53,682 మందికి నూతన స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామని, వివిధ కేటగిరీలకు చెందిన

తరువాయి 2వ పేజీలో...

నిజాం పాలన నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థకు

పరివర్తన చెందిన చారిత్రక రోజు

– ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

– ప్రజా పాలన, పారదర్శక పాలన, అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

– రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



మహబూబ్‌నగర్
ప్రజాకలం ప్రతినిధి సెప్టెంబర్ 17:

మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి.జానకి, నగర మేయర్ జి.మమత, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని తదితరులు పాల్గొన్నారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు మహబూబ్‌నగర్ జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి సందేశం ఇచ్చారు. **ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన..**ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ,

తరువాయి 2వ పేజీలో...

ఏదులాపురం మున్సిపాలిటీ

అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

డంపింగ్ యార్డ్, స్మశాన వాటికలు, సీసీ రోడ్ల సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తాం

త్వరగా స్థలాలు గుర్తించి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలి

ఏదులాపురం మున్సిపాలిటీ ముఖ్య నాయకులతో సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



పాలేరు సెప్టెంబర్ 17(ప్రజా కలం న్యూస్)

పాలేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రణాళిక ప్రకారం మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి లోని క్యాంప్ కార్యాలయంలో ఏదులాపురం మున్సిపాలిటీ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకొని..వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా డంపింగ్ యార్డ్, సీసీ రోడ్లు,

తరువాయి 2వ పేజీలో...

చిరుమర్రి చెరువు వద్ద రూ. 2.90 కోట్లతో

పర్యాటక వసతుల అభివృద్ధి

ముదిగొండ మండల కేంద్రంలో 40 లక్షలతో నూతన గ్రంథాలయ భవనం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం/ముదిగొండ, సెప్టెంబర్ 17 (ప్రజా కలం న్యూస్)

చిరుమర్రి చెరువు వద్ద రూ. 2.90 కోట్లతో పర్యాటక వసతుల అభివృద్ధి పనులకు రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేశారు. ఖమ్మం జిల్లాలోనిహా చిరుమర్రి చెరువును ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, జిల్లాలో పర్యాటకాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, స్థానికులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా చెరువును సుందరీకరిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం వైఏటీ డ సి శాఖ ద్వారా రూ. 2.90 కోట్ల పరిపాలనా అనుమతులను ప్రభుత్వం మంజూరు చేసింది. నిర్ణీత ఆరు నెలల గడువులోగా పనులన్నింటినీ పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.ఇక్కడ పర్యాటకుల సౌకర్యార్థం రెండు

తరువాయి 2వ పేజీలో...

పేదల సంక్షేమమే ధ్యేయంగా

ప్రజా ప్రభుత్వ పాలన

– మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

– కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో రూ.50.86సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, మల్లేపల్లి, మునిగేపల్లి లబ్ధిదారులకు పక్కా ఇళ్లు, ఇంటి స్థలాల పంపిణీ

పాలేరు సెప్టెంబర్ 17(ప్రజా కలం న్యూస్)

ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలంలో పేద ప్రజల సంక్షేమమే ప్రధాన అజెండాగా పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం 173 మంది లబ్ధిదారులకు



తరువాయి 2వ పేజీలో...

కలం కౌంటర్



ప్రజల భాగస్వామ్యంతో ప్రపంచం గర్వించే తెలంగాణ నిర్మిద్దాం

మొదటి పేజీ తరువాయి...

పోరాడిన యోధులకు ముఖ్యమంత్రి ఘన నివాళులు అర్పించారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాజ్యం భారతదేశంలో అంతర్భాగంగా మారి రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం సుగమమైన చారిత్రక సందర్భాన్ని గుర్తు చేశారు. ప్రజా పాలన అంటే ప్రజల మాటకు విలువ ఇవ్వడం, సమస్యలకు పరిష్కారం చూపడం, హక్కుల ను కాపాడడం, ప్రభుత్వ వనరులు అందరికీ సమానం గా చేరేలా చూడడమని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం తో పాటు ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజి క న్యాయం ప్రజా పాలనకు పునాదులని స్పష్టం చేశారు.

రైతు సంక్షేమానికి ప్రాధాన్యం: రైతు కుటుంబాలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని సీఎం తెలిపారు. రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేసి రూ.20,616 కోట్లు విడుదల చేశామని, 25.35 లక్షల రైతు కుటుంబాలకు ప్రయోజనం కలిగిందని వివరించారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామని, సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించామని తెలిపారు. వ్యవసాయం, రైతు సంక్షేమానికి 32 నెలల్లో దాదాపు రూ.1.72 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. భూ భారతి చట్టం, భూధార్, ఏఐ ఆధారిత భూమిత్ర సేవలతో భూ పరిపాలనలో సంస్కరణలు చేపట్టామని పేర్కొన్నారు.

మహిళలకు ఆర్థిక స్వావలంబన: తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ ఆత్మగౌరవంతో, ఆర్థిక స్వాతంత్ర్యంతో జీవించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో మహిళలకు రూ.12,385 కోట్ల మేర ప్రయాణ ఖర్చు ఆదా అయిందని వివరించారు. గృహజ్యోతి ద్వారా 53 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షలకు పైగా కుటుంబాలకు రూ.500కే వంటగ్యాస్ అందిస్తున్నామని తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా 1.68 లక్షల మంది ఆడబిడ్డలకు రూ.4,709 కోట్ల సహాయం అందించామని చెప్పారు.

పేదలకు సంక్షేమ భరోసా: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 3.42 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని, 15 లక్షలకు పైగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశామని సీఎం తెలిపారు. 43 లక్షలకు పైగా మందికి సామాజిక భద్రతా పింఛన్లు అందిస్తున్నామని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ల కోసం సుమారు రూ.31 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. మరో 2.25 లక్షల మందికి పింఛన్లు అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రతి కుటుంబం ఆత్మగౌరవంతో జీవించాలన్న లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల తొలి దశలో 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు.

సామాజిక న్యాయానికి పెద్దపీట:

సామాజిక అంతరాలను తగ్గించి ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలన్న లక్ష్యంతో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే నిర్వహించామని ముఖ్యమంత్రి తెలిపారు. సర్వే గణాంకాల ఆధారంగా విద్య, ఉపాధి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభ ఆమోదించి రాష్ట్రపతి ఆమోదానికి పంపినట్లు వివరించారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వర్గీకరణ చేపట్టామని తెలిపారు. సామాజిక న్యాయం తమకు కేవలం నినాదం కాదని, వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

విద్య, వైద్యానికి ప్రాధాన్యం: విద్య, వైద్యం ప్రజా ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని సీఎం అన్నారు. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను 20 నుంచి 25 ఎకరాల్లో సకల వసతులతో నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించామని, ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. విద్యార్థులకు అల్పాహారం, పాలు అందించేందుకు రూ.927 కోట్లు ఖర్చు చేస్తున్నామని, మధ్యాహ్న భోజనాన్ని 12వ తరగతి వరకు విస్తరించామని వివరించారు. వైద్య రంగంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 5.19 లక్షల మందికి రూ.2,526 కోట్ల సహాయం అందించామని చెప్పారు. గోషామహల్‌లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం ప్రారంభమైందని, సనత్‌నగర్‌లో మర్రి చెన్నారెడ్డి టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించామని తెలిపారు. అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్ ఆసుపత్రులతో పాటు వరంగల్‌లో 2 వేల పడకల టిమ్స్ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురానున్నామని చెప్పారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమం, ప్రతి ప్రాంతం అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి...

2,14,076 మంది లబ్ధిదారులకు నెలకు రూ.46.26 కోట్ల పెన్షన్లు అందిస్తున్నామని వివరించారు. మహిళా ఆర్థిక సాధికారతలో భాగంగా రూ.285.68 కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని, 2026--27లో వడ్డీ మాఫీ కింద రూ.32.58 కోట్లు కేటాయించామని తెలిపారు. వనమహోత్సవంలో భాగంగా జిల్లాలోని 380 గ్రామ పంచాయతీల్లో నర్సరీలు ఏర్పాటు చేసి 52 లక్షల మొక్కలు పెంచుతున్నామని, ఇంటి ఆవరణల్లో నాటేందుకు 21.78 లక్షల మొక్కలు పంపిణీ చేసినట్లు చెప్పారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ.328.56 కోట్ల మేర లబ్ధి చేకూరిందని, రూ.500కే 14.10 లక్షల గ్యాస్ సిలిండర్లు అందించామని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే వారికి జీరో బిల్లులు జారీ చేస్తూ, జిల్లాలో 2,04,293 సర్వీసులకు రూ.80.32 కోట్లు ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 10,365 ఇళ్లు మంజూరు కాగా, 9,018 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, అందులో 2,522 ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఇందుకోసం రూ.246.93 కోట్లు చెల్లించినట్లు వివరించారు.రైతు బీమా ద్వారా జిల్లాలో వివిధ కారణాలతో మరణించిన 5,707 మంది రైతు కుటుంబాలకు రూ.285.35 కోట్ల ఆర్థిక సహాయం అందించామని మంత్రి వెల్లడించారు. విద్యా రంగంలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు ఒక్కో నియోజకవర్గానికి రూ.200 కోట్ల చొప్పున నిధులు మంజూరయ్యాయని తెలిపారు. వైద్య రంగంలో జిల్లాలో 102 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, 17 పీహెచ్‌సీలు, 5 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 3 సీహెచ్‌సీలు, బస్తీ దవాఖానాలు, మాతా శిశు కేంద్రం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు అందుతున్నాయని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఈ ఏడాది 10,072 చికిత్సలకు రూ.30.20 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. నిర్మాణ కార్మికుల సంక్షేమంలో భాగంగా జిల్లాలో 1,08,566 మంది కార్మికులు నమోదు కాగా, వివిధ పథకాల ద్వారా 16,659 మందికి రూ.62.4 కోట్ల ప్రయోజనం కల్పించినట్లు వెల్లడించారు.భూభారతి చట్టంలో భాగంగా నక్షా లేని 20 గ్రామాలను ఎంపిక చేసి సర్వే పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మత్స్యశాఖ ఆధ్వర్యంలో 763 చెరువుల్లో 1.69 కోట్ల చేప పిల్లలను 100 శాతం సబ్సిడీపై పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జగిత్యాల మున్సిపాలిటీకి 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ.13.23 కోట్లు, అమృత్ 2.0 కింద రూ.38.48 కోట్లు మంజూరు చేసి పారిశుద్ధ్యం, నీటి సరఫరా, ట్యాంకుల నిర్మాణం, పైప్‌లైన్‌లు, నల్లా కనెక్షన్ల పనులు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు.

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీస్ సిబ్బంది, న్యాయాధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, జిల్లా ప్రజలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి...

జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేస్తూ ఆసుపత్రులలో అత్యాధునిక వైద్య వసతులను కల్పిస్తున్నామని తెలిపారు.

జిల్లాలో తొలి దశలో 16,597 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ. 491.8 కోట్ల ఆర్థిక సాయం అందించామన్నారు. అలాగే పేదలకు ప్రతి నెలా ఉచిత సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. టీ-ఐపాస్, పీఎంఈజీపీ ద్వారా రూ. 577 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించి యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రతి కుటుంబ సంక్షేమం, ప్రతి ప్రాంత సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వేడుకల్లో భాగంగా పీఎంశ్రీ జెడ్పీహెచ్ ఎస్, పందిళ్లపల్లి విద్యార్థినులు ప్రదర్శించిన ప్రజాపాలన పాట, ఎంజేపీటీబీసి, డబ్ల్యూఆర్జేసి, లంకపల్లి, దానవాయిగూడెం విద్యార్థినులు ప్రదర్శించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ పాట, టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్, జేసి టేకులపల్లి విద్యార్థులు ప్రదర్శించిన పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా పాటపై నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. తెలంగాణ అమరవీరులు జర్పుల సురేష్, మీనా వేణు, వెంపడి రామకృష్ణ, ఎస్కే. మహమూద్ పాషా, యన్మందుల వేణుగోపాల్ ల కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు.

అనంతరం వ్యవసాయ, ఉద్యానవన, డిఆర్డిఎ, సంక్షేమం, వైద్య ఆరోగ్య, అటవీ, విద్యా, ఎస్సీ/ఎస్టీ/బిసి/మైనారిటీ సంక్షేమం, విద్యుత్, సైబర్ నేరాలు, టిజి ఆర్టీసీ, పౌరసరఫరాలు, మోడల్ స్కూల్స్ శాఖలచే ఏర్పాటుచేసిన స్టాళ్లను డిప్యూటీ సిఎం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం జాతీయ గీతం,వందేమాతరం ఆలాపనతో ప్రారంభమైంది. అనంతరం ప్రభుత్వ విప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు,ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు హృదయపూర్వక ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు రుణమాఫీ,రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,ఆరోగ్యశ్రీ బలోపేతం, యువతకు ఉద్యోగాలు-నైపుణ్య శిక్షణ,విద్యా-వైద్య రంగాల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని ప్రభుత్వ విప్ తెలిపారు. పెట్టుబడులు,పరిశ్రమలు,మౌలిక వసతుల అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తూ ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లి ప్రతి వర్గం అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు.

సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా

జిల్లాలో 2,46,981 బీపీఎల్ కుటుంబాల్లోని 7.18 లక్షల మందికి 410 చౌకధరల దుకాణాల ద్వారా ప్రతి నెల 4,548 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రూ.14 కోట్ల సబ్సిడీతో 4.74 లక్షల సిలిండర్లను 1.19 లక్షల మంది లబ్ధిదారులకు రూ.500కే అందించామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించడం ద్వారా రూ.245.27 కోట్లను ఆదా చేసుకున్నారని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 1,40,116 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ ఇప్పటివరకు రూ.141.64 కోట్ల సబ్సిడీ అందించామని వివరించారు.

ఇందిరమ్మ ఇళ్లతో

పేదల సొంతింటి కల సాకారం

ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడతలో జిల్లాకు మంజూరైన 7,199 ఇళ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. ఇళ్ల నిర్మాణాల పురోగతి ఆధారంగా ఇప్పటివరకు 5,982 మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.135 కోట్ల ఆర్థిక సహాయం జమ చేశామని చెప్పారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు తెలిపారు. వ్యవసాయ రంగానికి 75,257 కనెక్షన్ల ద్వారా 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తూ ఏటా రూ.101 కోట్ల సబ్సిడీ అందిస్తున్నామని చెప్పారు. ఆయిల్‌పామ్ విస్తరణలో భాగంగా ప్రస్తుత సంవత్సరం 571 ఎకరాల్లో పంటను విస్తరించామని, మొదటి సంవత్సరం తోటల ఏర్పాటుకు రూ.86.79 లక్షలు,2, 3, 4వ సంవత్సరాల నిర్వహణకు 2,173 ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంటకు రూ.91.27 లక్షలు, తెలంగాణ సూక్ష్మ నీటి సేద్య పథకం కింద 567 ఎకరాలకు రూ.1.33 కోట్ల రాయితీ అందించామని వివరించారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ఉచిత అల్పాహారం

ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ఉచిత అల్పాహార పథకాన్ని అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. ఇందులో భాగంగా మంథనిలో రూ.7.50 కోట్ల వ్యయంతో కేంద్రీకృత వంటశాలను ఏర్పాటు చేసి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారని చెప్పారు. హరే రామ ట్రస్టు సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వంటశాల ద్వారా 694 ప్రభుత్వ పాఠశాలలు,17 జూనియర్ కళాశాలల్లోని సుమారు 40 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి చదువుపై మరింత దృష్టి సారించేలా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహిస్తూ నంది మేడారంలో రూ.51.28 కోట్లతో 7,682 కిలోవాట్ల సోలార్ మోడల్ ప్రాజెక్టు,పీఎం సూర్య ఘర్ ద్వారా 1,517 సోలార్ కనెక్షన్లు,పీఎం-కుసుమ్ ద్వారా 9.50 మెగావాట్ల ప్రాజెక్టులకు చర్యలు చేపట్టామని ప్రభుత్వ విప్ తెలిపారు.

వైద్య రంగంలో మెరుగైన సేవలు

ఆరోగ్యశ్రీ ద్వారా 48,188 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించి రూ.120.56 కోట్ల లబ్ధి చేకూర్చామని ప్రభుత్వ విప్ తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల్లో 100 శాతం లక్ష్యాన్ని సాధించామని చెప్పారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 4,969 మంది మహిళలకు, అసంక్రామిక వ్యాధుల స్క్రీనింగ్‌లో 3.01 లక్షల మందికి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. 108, 102 సేవల ద్వారా 24 వేల మందికి పైగా అత్యవసర రవాణా సేవలు అందించామని చెప్పారు.

మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట

గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ హ్యామ్ మొదటి దశలో సుమారు 141 కిలోమీటర్ల మేర 44 రహదారి పనులు చేపడుతోందని ప్రభుత్వ విప్ తెలిపారు. రూ.5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేశామని చెప్పారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వ పాలన

మొదటి పేజీ తరువాయి...

రూ.50.86 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మల్లేపల్లి గ్రామానికి చెందిన 16 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లు, మునిగేపల్లి గ్రామానికి చెందిన 12 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదవాడి భద్రత, భరోసాయే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉన్నప్పటికీ, ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు.

సీఎంఆర్ఎఫ్ కు రూ. 3,250 కోట్లతో అండగా నిలిచిన ప్రభుత్వం

రాష్ట్ర విభజన తర్వాత ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా ఇప్పటివరకు సుమారు రూ. 3,250 కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర వ్యాప్తంగా పేదల వైద్య సహాయం కోసం అందించామని మంత్రి అన్నారు. వైద్యాన్నే కాకుండా పేద పిల్లలకు ప్రైవేట్ రంగానికి దీటుగా ప్రభుత్వ రంగంలో మెరుగైన విద్యను అందిస్తున్నామని తెలిపారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లిస్తాం...రాష్ట్రంలో మొదటి విడత కింద 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, పాలేరు నియోజకవర్గం లోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో సగం నిర్మించి వదిలేసిన ఇళ్లను పూర్తి చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం రూ. 1,100 కోట్లు వెచ్చించిందని, ప్రజాధనం వృథా కాకుండా పేదలకు ఇళ్లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు

గతంలో పాలకుల హయాంలో పేదల కోసం సేకరించి, ఆ తర్వాత ఆక్రమణలకు గురైన నివాస స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని మంత్రి తెలిపారు. ఆక్రమణల నుంచి విడిపించిన స్థలాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దక్కేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. పేద నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడంలో ఈ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు చేరేలా నిరంతరం శ్రమిస్తామని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి...

స్మశాన వాటిక సమస్యలు పరిష్కరించుకుందామని అన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి.. అర్హులైన నిరుపేదలకు ప్లాట్లు పంపిణీ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే జంక్షన్ల మధ్య ప్రధాన రోడ్ల విస్తరణ, జాతీయ రహదారి అనుసంధానంతో డబుల్ లైన్ రోడ్లను ఫోర్ లైన్లుగా మార్చాలన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ సేవలు ఒకే చోట అందించేందుకు అత్యాధునిక సమన్వయ కార్యాలయ పురోగతిపై, నూతనంగా మంజూరైన సబ్ స్టేషన్ల పురోగతిపై చర్చించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ బాబు, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చిరుమర్రి చెరువు వద్ద రూ. 2.90 కోట్లతో

పర్యాటక వసతుల అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి...

ఫుడ్ కియోస్కులు (ఆహార శాలలు), విశ్రాంతి కోసం సుందరమైన గెజిబోలు, ఆధునిక టాయిలెట్ బ్లాక్, మెరుగైన విద్యుద్దీకరణ, ఆకర్షణీయమైన ల్యాండ్‌స్కేప్, హార్డ్‌స్కేప్ తోటలు, నడక దారులు మరియు విశాలమైన పార్కింగ్ వసతులను అందుబాటులోకి తీసుకురానున్నారు. త్వరలోనే పనులన్నీ పూర్తి చేసి ఈ పర్యాటక కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు తెలిపారు. ముదిగొండలో రూ. 40 లక్షలతో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ముదిగొండ మండల కేంద్రంలో గిద్దంగుల సంస్థ ఆధ్వర్యంలో రూ. 40 లక్షల వ్యయంతో చేపడుతున్న నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజలకు ఆధునిక వసతులతో కూడిన సమాచారాన్ని అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.

ఈ గ్రంథాలయ భవన నిర్మాణం వేగవంతంగా పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత ఈ గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన

ముదిగొండ మండలంలోని వనంవారి కృష్ణపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ దుర్గాప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నిజాం పాలన నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థకు పరివర్తన చెందిన చారిత్రక రోజు

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు నిజాం రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రజా పాలనలో పారదర్శకత, సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ, సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

మహాలక్ష్మి పథకం

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 3.81 కోట్ల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకోగా, వారికి రూ.185.60 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. అర్హులైన వారికి రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, జిల్లాలో 1,27,056 మంది వినియోగదారులకు 4.13 లక్షల గ్యాస్ సిలిండర్లు అందించగా, ప్రభుత్వం రూ.11.35 కోట్ల సబ్సిడీ అందించిందన్నారు.

గృహజ్యోతి – ఉచిత విద్యుత్

గృహజ్యోతి పథకం కింద అర్హులైన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 1,37,046 జీరో బిల్లులు జారీ కాగా, ప్రభుత్వం రూ.107.77 కోట్ల సబ్సిడీ అందించిందన్నారు.

ఆరోగ్యశ్రీ..ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య చికిత్స పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 50,314 మంది లబ్ధిదారులు శస్త్రచికిత్సల ద్వారా ప్రయోజనం పొందగా, ఇందుకోసం ప్రభుత్వం రూ.145.79 కోట్లు ఖర్చు చేసిందన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు

నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 10,232 ఇళ్లకు రూ.511.60 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయగా, 9,208 ఇళ్ల పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. వాటిలో 1,202 ఇళ్లు బేస్‌మెంట్ స్థాయిలో, 660 ఇళ్లు గోడల స్థాయిలో, 2,930 ఇళ్లు స్లాబ్ స్థాయిలో, 3,302 ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. పూర్తయిన ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం రూ.240.97 కోట్లు విడుదల చేసిందన్నారు. రెండో విడతలో ప్రతి నియోజకవర్గానికి మరో 1,500 ఇళ్లతో పాటు 500 ఇళ్లకు పైకప్పు మార్పునకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో 100 శాతం గుడిసె వాసులకు ప్రాధాన్యత ఇస్తూ ఎంపిక ప్రక్రియ చేపడుతున్నామని, త్వరలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తామని తెలిపారు.

చేయూత పింఛన్లు

చేయూత పింఛన్ల కింద వృద్ధులు, వితంతువులు, చేనేత, కల్లుగీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్, ఫైలేరియా, డయాలసిస్ బాధితులు తదితరులకు జిల్లాలో 94,176 మందికి ప్రతి నెల రూ.23 కోట్ల పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు.

రైతు సంక్షేమానికి ప్రాధాన్యం

రైతుభరోసా పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 2,12,153 మంది రైతులకు రూ.818.22 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. 2024 పంట రుణమాఫీకి సంబంధించి అర్హులైన 76,385 మంది రైతులకు రూ. 597.05 కోట్ల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. రైతుబీమా పథకం కింద ప్రమాదవశాత్తు మరణించిన 1,855 మంది రైతుల నామినీలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.92.75 కోట్లు అందించినట్లు తెలిపారు. వానాకాలం 2026-27లో జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 3,62,341 ఎకరాలు కాగా, ఇప్పటి వరకు 2,97,203 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేసినట్లు తెలిపారు.

ఉద్యాన, పట్టు పరిశ్రమ

ఆయిల్‌పామ్ విస్తరణలో భాగంగా 1,500 ఎకరాల లక్ష్యానికి గాను 1,302 ఎకరాలకు 424 మంది రైతులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.

సూక్ష్మ సేద్యం కింద డ్రిప్, స్ప్రింక్లర్లకు రూ.141.28 లక్షల రాయితీతో 769.75 ఎకరాలకు 236 మంది రైతులకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.

రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద శాశ్వత కూరగాయల పందిళ్ల నిర్మాణానికి 25 ఎకరాల లక్ష్యానికి గాను 4.75 ఎకరాలకు నలుగురు రైతులకు రూ.4.75 లక్షల రాయితీ మంజూరు చేసినట్లు తెలిపారు.

పట్టు పరిశ్రమ విస్తరణలో భాగంగా మల్బరీ ప్లాంటేషన్ కోసం 60 ఎకరాల లక్ష్యానికి గాను 15 ఎకరాలకు ఆరుగురు రైతులకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.

పౌరసరఫరాలు

జిల్లాలో 2,80,300 ఆహార భద్రత కార్డులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున 6,109 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని 506 రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం జిల్లాలో కొత్తగా 41,647 రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు.

మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతం

జిల్లాలో 12,069 స్వయం సహాయక సంఘాల్లో 1,22,180 మంది మహిళా సభ్యులు ఉన్నారని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళల ఆర్థిక సాధికారతకు చర్యలు చేపడుతున్నామన్నారు. 2026-27 సంవత్సరంలో SHG బ్యాంకు లింకేజీ కింద 10,868 సంఘాలకు రూ.386 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 1,541 సంఘాలకు రూ.177 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు.

స్త్రీనిధి ద్వారా రూ.55 కోట్ల రుణాల లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 468 సంఘాలకు రూ. 12.38 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు.

పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ప్రజాపాలన దినోత్సవం

- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్పి



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాకలం)

తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో గురువారం జాతీయ జెండాను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, ఏఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, సుధాకర్, కరుణాకర్, లక్ష్మీనారాయణ, రాజ్ కుమార్, శ్రీధర్, ఆర్ఐ వేణు, ఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి అజారుద్దీన్‌కు ఘన స్వాగతం

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజా కలం)


ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌కు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్‌కు ఎమ్మెల్యే మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజా గౌడ్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజంగి నందయ్య, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్, కోఆప్షన్ సభ్యుడు గట్టు సతీశ్, కౌన్సిలర్ ప్రశాంత్ రావు, బాలముకుందం, దుమల రాజ్‌కుమార్‌తో పాటు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాకలం): సృష్టికి మూలకర్త, దేవ శిల్పిగా భక్తులు కొలిచే భగవాన్ విశ్వకర్మ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి. రాజగౌడ్ భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్వకర్మ జయంతి ప్రాముఖ్యతను అధికారులు వివరించారు. ప్రతి సంవత్సరం కన్యా సంక్రాంతి సందర్భంగా విశ్వకర్మ జయంతిని జరుపుకుంటారని తెలిపారు. ఇంజనీర్లు, చేతివృత్తులవారు, మెకానిక్‌లు, కార్మికులు, పరిశ్రమల యజమానులు తమ వృత్తి నైపుణ్యాలు, సామర్థ్యాలు మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటూ భగవాన్ విశ్వకర్మను భక్తిశ్రద్ధలతో స్మరించుకుంటారని పేర్కొన్నారు. పరిశ్రమలు, వర్క్‌షాప్‌లు, వివిధ సంస్థల్లో వినియోగించే యంత్రాలు, వాహనాలు, పనిముట్లను శుభ్రం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం విశ్వకర్మ జయంతి సందర్భంగా పాటించే ఆచారమని తెలిపారు. సాంకేతిక రంగం, చేతివృత్తులు, పారిశ్రామిక అభివృద్ధిలో విశ్వకర్మ ప్రాముఖ్యతను గుర్తుచేసుకుంటూ ప్రతి ఒక్కరూ తమ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ ప్రకటించి 6 డీఏలు విడుదల చేయాలి




మల్లాపూర్, సెప్టెంబర్ 17 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మల్లాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ప్రసాదరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 18న పీఆర్సీ ప్రకటించి, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, లేనిపక్షంలో సెప్టెంబర్ 18 తర్వాత రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉద్యమ కార్యాచరణ చేపడతామని తెలిపారు.జిల్లా బాధ్యులు ప్రేమ్‌కుమార్, మహిళా కన్వీనర్ కస్తూరి భాగ్యలక్ష్మి, మండల అధ్యక్షులు దారవేణి జీవన్, ప్రధాన కార్యదర్శి ఎల్. రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

మల్లాపూర్, సెప్టెంబర్ 17 (ప్రజా కలం ప్రతినిధి)తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పారిశుద్ధ్యంపై ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్,పాలకవర్గ సభ్యులు ముష్కరి రమేష్, భుక్యా శేఖర్, అరికుప్పల చిన్న రాజం, ముత్యాల గంగా రాజం, కాషవత్తుల గంగా రెడ్డి, అల్లె లత-చంద్రయ్య, ఏనుగు లక్ష్మి ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర కీలకమైనది

ప్రభుత్వ విప్ విజయరమణారావు - ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు



పెద్దపల్లి,సెప్టెంబర్ 17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు, డిసిపి రాంరెడ్డి లతో కలిసి విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రాచీన కాలం నుంచి తమ నైపుణ్యం,శ్రమ,సృజనాత్మకతతో సమాజ అభివృద్ధికి విశ్వకర్మలు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు.విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.విరాట్ విశ్వకర్మను దైవస్వరూపంగా భావిస్తూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రాచీన కాలం నుంచే విశ్వకర్మలు తమ అద్భుతమైన నైపుణ్యంతో కళలు,వృత్తులు,నిర్మాణ రంగాలకు విశిష్ట సేవలు అందించారని తెలిపారు.వారి నైపుణ్యం,కృషి,సేవలను భావితరాలకు తెలియజేసేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని అన్నారు.విశ్వకర్మ సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.విశ్వకర్మల సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్,పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య,జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది,ప్రజాప్రతినిధులు,విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

కుల దూషణ ఆరోపణల్లో ఎటువంటి నిజం లేదు

కొలిపాక శ్రీనివాస్ నుండి నాకు ప్రాణహాని ఉంది -గాజుల నాగభూషణం



పెద్దపల్లి: సెప్టెంబర్ 17:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) అరబెల్లి శారదకు చెందిన ఎకరం భూమి విక్రయ వ్యవహారంలో తాను మధ్యవర్తిగా వ్యవహరించి క్రయవిక్రయాలు పూర్తి చేయించినప్పటికీ,తనకు రావాల్సిన రూ. 5 లక్షల కమీషన్ డబ్బులు ఇవ్వకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారి కొలిపాక శ్రీనివాస్ తీవ్రంగా వేధిస్తూ మోసం చేస్తున్నారని పెద్దపల్లి విద్యానగర్‌కు చెందిన గాజుల నాగభూషణం గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్ర ఆరోపణలు చేశారు.పెద్దపల్లి మండలం పెద్దకల్వల వెంచర్ వివాదంలో ఇతరులపై అబద్ధపు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని శ్రీనివాస్ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చాడని,అయితే అలాంటి అబద్ధపు కేసుల్లో ఇరుక్కునేందుకు తాను పూర్తిగా నిరాకరించి పక్కకు తప్పుకోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురై తన కమీషన్ సొమ్మును ఆపేసి,నీకు రూపాయి కూడా ఇవ్వను,ఏ ఎమ్మెల్యే లేదా పోలీస్ అధికారులకు చెప్పుకుంటావో చెప్పుకో అంటూ తీవ్రంగా బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల ప్రెస్ మీట్‌లో కొందరు వ్యక్తులు పెద్దపల్లి సీఐ పై చేసిన కులం పేరుతో దూషించారనే ఆరోపణలు పూర్తి అబద్ధమని,పోలీస్ స్టేషన్‌లో సీఐ ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని, కేవలం బాధ్యులను మాత్రమే తన చాంబర్ లోపలికి రావాలని కోరారని,ఈ విషయమై సీసీటీవీ ఫుటేజ్ తనిఖీ చేసి నిజానిజాలు తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు.అయినా కానీ సీఐ పైన నాతో బలవంతంగా అబద్ధపు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని శ్రీనివాస్ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చాడని,ఇందుకుగాను నేను తాను పూర్తిగా నిరాకరించానని పేర్కొన్నారు.తాను ఏ రాజకీయ పార్టీ తరపున గానీ,పోలీస్ అధికారుల తరపున గానీ రాకుండా కేవలం కూలి పని చేసుకునే సామాన్యుడిగా తనకు జరిగిన అన్యాయాన్ని వెళ్లగక్కేందుకే వచ్చానని, కమీషన్ డబ్బులు ఇవ్వకపోగా తనను చంపుతానని కొలిపాక శ్రీనివాస్, అతని అనుచరులు బహిరంగంగా బెదిరిస్తున్నందున తనకు,తన కుటుంబానికి తీవ్ర ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ,పోలీస్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

మున్నూరు కాపుల ఐక్యతకే డిజిటల్ సభ్యత్వ నమోదు

మున్నూరుకాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య

ప్రభుత్వం చేసిన తప్పును మేమే సరిదిద్దుతాం-జిల్లా కన్వీనర్ పెంట రాజేష్ పటేల్



పెద్దపల్లి:సెప్టెంబర్ 17:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

మున్నూరుకాపుల ఖచ్చితమైన సంఖ్యను లెక్కించి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కులబాంధవులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడానికే ఈ డిజిటల్ సభ్యత్వ నమోదు వెబ్‌సైట్‌ను ప్రారంభించామని,ప్రతీ మున్నూరుకాపు బిడ్డ సభ్యత్వం పొంది హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని మున్నూరుకాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పిలుపునిచ్చారు.గురువారం జిల్లా కేంద్రంలో తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం అధికారిక వెబ్‌సైట్ https://www.munnurukapusangam.org ను జిల్లా కన్వీనర్ పెంట రాజేష్ పటేల్,కో-కన్వీనర్ తూముల శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో కొండ దేవయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కొండ దేవయ్య పటేల్,పెంట రాజేష్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 40 లక్షలకు పైగా ఉన్న మున్నూరుకాపు జనాభాను ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో కేవలం 13 లక్షలుగా చూపించడం కుల సంక్షేమాన్ని, సామాజిక ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసే కుట్ర అని తీవ్రంగా ఆరోపించారు. ప్రభుత్వం చేసిన ఈ తప్పిదాన్ని నరిదిద్ది, మన జనాభా బలాన్ని అధికారికంగా నిరూపించడానికే ఈ ఆధునిక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చామని స్పష్టం చేశారు.ప్రతీ కుటుంబం వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి ఒక నెల పసిపాప నుంచి శతాయుషుల వరకు ప్రతీ ఒక్కరి వివరాలను నమోదు చేసుకుని డిజిటల్ ఐడీ కార్డులు పొందాలని వారు సూచించారు.ఒకే ఫోన్ నంబర్ ద్వారా కుటుంబ సభ్యులందరికీ ఐడీ కార్డులు తీసుకునే సౌకర్యం ఉందని,ఈ డిజిటల్ గుర్తింపు కార్డులు ఎంఆర్ఓ ఆఫీసులలో కుల,జనన ధ్రువీకరణ పత్రాలు పొందడానికి,అలాగే పిల్లల చదువులు, ఉద్యోగాలు మరియు రిజర్వేషన్ల సాధనకు ఆధార్ కార్డు తరహాలో ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు.

ఈ యాప్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా అమెరికా, కెనడా,ఆస్ట్రేలియా,దుబాయ్ వంటి విదేశాలలో నివసిస్తున్న మున్నూరుకాపుల లెక్కలను కూడా సేకరిస్తామని తెలిపారు. సేకరించిన ప్రామాణిక జనాభా గణాంకాల నివేదికను త్వరలోనే ప్రధాని నరేంద్ర మోడీ,రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి,బిఆర్ఎస్ అధినేత కేసీఆర్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లకు నేరుగా అందజేసి, జనాభా ప్రాతిపదికన రాబోయే రోజుల్లో రాజకీయ పదవులు, కార్పొరేషన్ నిధులు,హాస్టల్ భవనాలు,భూమి కేటాయింపులను సాధించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో బ్యాలెట్ ద్వారా లేదా యాప్ ద్వారా పటేల్ సంఘం ఎన్నికలు నిర్వహిస్తామని,ఈ నెల 26 లేదా 27న పెద్దపల్లి జిల్లా నూతన పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకోనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు పటేల్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు కాస రాజు పటేల్,జిల్లా కోఆర్డినేటర్ జొన్నల రవీందర్,దొడ్ల దేవేందర్,బిక్షపతి,పెద్దపల్లి మండల కో-కన్వీనర్ ఓదెల రాజు,శ్రీధర్, వనుకొండ తిరుపతి,శ్రీనివాస్,వూదరి మల్లేశం,గాండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ రఘు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్

మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాకలం): కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ తెలంగాణ రక్షణ సేన ఇన్‌చార్జీ డాక్టర్ రఘు మాతృమూర్తి పుప్పలత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా గురువారం మెట్‌పల్లిలోని డాక్టర్ రఘు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అనంతరం దివంగత పుప్పలత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తల్లిని కోల్పోయిన విషాదంలో ఉన్న డాక్టర్ రఘు, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ అలీమ్, షేక్ సాజిద్, షేక్ హాజీ, షేక్ వాజిద్, మహమ్మద్ యూనిస్, మహమ్మద్ ముక్తియార్, మొహమ్మద్ షబాజ్ తదితర స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా పాలనతోనే ప్రజలకు మెరుగైన సేవలు



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాకలం):-

ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం మెట్ పల్లి పట్టణ ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాకలం):-

ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్,



పాలకవర్గ సభ్యులు కలిసి సుమారు 150 మంది పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు, కొబ్బరి నూనె తదితర నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులు అహర్నిశలు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. వారి సేవలను గుర్తిస్తూ నిత్యావసర సరుకులను అందజేస్తున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు సమన్వయంతో పనిచేస్తూ పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా

తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

బెల్లంపల్లి టౌన్, సెప్టెంబర్ 17, (ప్రజా కలం) ప్రతినిధి....

బెల్లంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) లో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆవు నూరి అంజయ్య మువ్వన్నెల జెండాను ఎగురవేశారు అనంతరం విద్యార్థి నీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారతదేశ రాష్ట్రాల యూనియన్ లో హైదరాబాదును విలీనం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చాలా ప్రశంసనీయమైనదని భారతదేశ సమగ్రతకు ఐకమత్యానికి ఇదొక నిదర్శంగా ఉంటుందన్నారు .కళాశాల చరిత్ర అధ్యాపకులు మల్లెల చంద్రయ్య సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషిని వివరిస్తూ నిజాము ప్రభువుల యొక్క నిరంకుశపాలను ఆ రోజుల్లో ఉన్నటువంటి సాంఘిక ఆర్థిక సామాజిక పరిస్థితులను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు .సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదర్శలకు ఆకాంక్షలకు నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఏర్పడ్డ తెలంగాణలో బాగా కష్టపడి చదువుకొని మంచి స్థానంలో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ లెక్చరర్ కృష్ణవేణి , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సోమయ్య ,అధ్యాపకులు గురుపాదం కరుణాకర్, లక్ష్మణ్, విమల్ కుమార్, తిరుమల దేవి ,రాజేష్, డాక్టర్ ఉపేందర్ ,ప్రవళిక ,ఓఎల్ లక్ష్మణ్ బేబీ శ్రావణి మౌనిక నవీన్ ,నరేష్ ,హబీబ్, రాము సురేష్ ,అర్జున్, సరూప ,శారద విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటరీ పాల్గొన్నారు.



ప్రజా కలం
శుక్రవారం, సెప్టెంబర్ 18, 2026

అడుగంటుతున్న భూగర్భ జలాలతో ఎన్నో సవాళ్లు

భూమిపై కనిపించే నదులు, చెరువులు ఎండిపోతే మనకు ప్రమాదం వెంటనే కనిపిస్తుంది. కానీ భూమి అడుగున నీటి నిల్వలు నెమ్మదిగా తగ్గిపోతే ఆ సంక్షోభం బయటకు కనిపించదు. బోరు మరింత లోతుకు వెళ్లినప్పుడు, మోటారు సామర్థ్యం పెరిగినప్పుడు మాత్రమే దాని తీవ్రత అర్థమవుతుంది. అంతకంటే ఆందోళనకరమైన విషయం–మిగిలిన భూగర్భజలంలో నైట్రేట్, ఫ్లోరైడ్, లవణాలు వంటి కాలుష్య కారకాలు పెరుగుతుండటం. నీరు తగ్గడం ఒక సమస్య అయితే.. మిగిలిన నీరు కలుషితం కావడం మరింత తీవ్రమైన సమస్య. కేంద్ర భూగర్భజల మండలి 2025 అంచనాల ప్రకారం దేశవ్యాప్తంగా భూగర్భజలాల వార్షిక పునర్భరణ సామర్థ్యం 448.52 బిలియన్ ఘన మీటర్లు కాగా, వెలికితీయదగిన వనరు 407.75 బిలియన్ ఘన మీటర్లు. ఏటా 247.22 బిలియన్ ఘన మీటర్ల నీటిని వెలికితీస్తున్నారు. అంటే దేశవ్యాప్తంగా వెలికితీత స్థాయి 60.63 శాతానికి చేరింది. 6,762 అంచనా విభాగాల్లో 730 అధిక వినియోగం, 201 కీలక, 758 అర్ధ సంక్షోభ విభాగాలుగా నమోదయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో 2025లో వార్షిక భూగర్భజల పునర్భరణ 26.34 బిలియన్ ఘన మీటర్లు కాగా, వెలికితీయదగిన వనరు 25.02 బిలియన్ ఘన మీటర్లు. వార్షిక వినియోగం 7.88 బిలియన్ ఘన మీటర్లు. రాష్ట్ర స్థాయి వెలికితీత 31.51 శాతంగా ఉంది. అంటే రాష్ట్రం మొత్తాన్ని సంక్షోభ ప్రాంతంగా చూడలేం. అయితే కొన్ని ప్రాంతాల్లో స్థానిక ఒత్తిడి తీవ్రంగా ఉంది. 2024 అంచనాల్లో 2,278 చదరపు కిలోమీటర్ల ప్రాంతం అధిక వినియోగ విభాగంలో, 237 చదరపు కిలోమీటర్లు కీలక, 7,948 చదరపు కిలోమీటర్లు అర్ధ సంక్షోభ విభాగంలో ఉన్నట్లు నమోదైంది. తెలంగాణలో పరిస్థితి కూడా ప్రాంతానుసారం మారుతోంది. 2025 అంచనాల ప్రకారం వార్షిక పునర్భరణ 21.93 బిలియన్ ఘన మీటర్లు, వెలికితీయదగిన వనరు 19.84 బిలియన్ ఘన మీటర్లు, వార్షిక వెలికితీత 9.26 బిలియన్ ఘన మీటర్లు. వెలికితీత స్థాయి 46.69 శాతంగా ఉంది. 620 మండలాల్లో 23 అధిక వినియోగం, 19 కీలక, 105 అర్ధ సంక్షోభ, 473 సురక్షిత విభాగాలుగా గుర్తించారు. 2025లో 2024తో పోలిస్తే పునర్భరణ పెరిగినప్పటికీ, వెలికితీత కూడా 8.47 నుంచి 9.26 బిలియన్ ఘన మీటర్లకు పెరగడం భవిష్యత్తుపై అప్రమత్తత అవసరాన్ని సూచిస్తోంది. ఇక నీటి నాణ్యత పరిస్థితి మరింత ఆందోళనకరం. 2024 ముందస్తు రుతుపవన పరిశీలనలో తెలంగాణలో పరీక్షించిన 412 నమూనాల్లో 34.7 శాతంలో నైట్రేట్, 19.7 శాతంలో ఫ్లోరైడ్, 2.66 శాతంలో విద్యుత్ వాహకత అనుమతించిన పరిమితిని మించాయి. ఆంధ్రప్రదేశ్‌లో 2024లో 1,149 నమూనాల్లో 23.5 శాతంలో నైట్రేట్, 11.31 శాతంలో ఫ్లోరైడ్, 9.75 శాతంలో విద్యుత్ వాహకత పరిమితికి మించి నమోదయ్యాయి. అధిక నైట్రేట్ ప్రధానంగా వ్యవసాయ ఎరువులు, మురుగునీటి చొరబాటుతో సంబంధం కలిగి ఉండవచ్చు. ఫ్లోరైడ్ ఎక్కువగా ఉండటం దీర్ఘకాలంలో దంత, ఎముకల ఫ్లోరోసిస్‌కు దారితీయవచ్చు. లవణీయత పెరిగితే తాగునీటి నాణ్యతతో పాటు వ్యవసాయ భూముల ఉత్పాదకతపైనా ప్రభావం పడుతుంది. అంటే భూగర్భజల సంక్షోభం నీటి సమస్య మాత్రమే కాదు.. ఆరోగ్యం, ఆహార భద్రత, వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన సమస్య. శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం మొదట మండల స్థాయిలో భూగర్భజల బడ్జెట్ రూపొందించాలి. ప్రతి ప్రాంతంలో ఎంత నీరు భూమిలోకి చేరుతోంది, ఎంత బయటకు తీస్తున్నారు, ఎంత తిరిగి చేర్చాలి అనే లెక్క ఉండాలి. అధిక వినియోగ ప్రాంతాల్లో కొత్త బోర్లపై నియంత్రణ, పెద్ద వినియోగదారులకు నీటి మీటర్లు, పరిశ్రమలకు తప్పనిసరి రీఛార్జ్ బాధ్యత ఉండాలి. చెరువులు, కుంటలు, కాలువలు, వాగుల పునరుద్ధరణను కేవలం సౌందర్య కార్యక్రమంగా కాకుండా భూగర్భజల పునర్భరణ మౌలిక వసతులుగా చూడాలి. ప్రతి పట్టణంలో వర్షపు నీటిని కాలువల ద్వారా బయటకు పంపకుండా, శాస్త్రీయంగా రీఛార్జ్ చేసే వ్యవస్థలు ఏర్పాటు చేయాలి. గ్రామాల్లో చెక్‌డ్యామ్‌లు, పర్కొలేషన్ ట్యాంకులు, రీఛార్జ్ బావులను భూగర్భ నిర్మాణానికి అనుగుణంగా ఏర్పాటు చేయాలి. కేంద్రం ఇప్పటికే సుమారు 1.42 కోట్ల వర్షపు నీటి సంరక్షణ, కృత్రిమ పునర్భరణ నిర్మాణాల ద్వారా సుమారు 185 బిలియన్ ఘన మీటర్ల నీటిని సమీకరించే సామర్థ్యంతో కృత్రిమ పునర్భరణ మాస్టర్ ప్లాన్ రూపొందించింది. వ్యవసాయంలో నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక, సూక్ష్మ సేద్యం, నేల తేమ సంరక్షణ, ఎరువుల సమతుల వినియోగం తప్పనిసరి కావాలి. పారిశ్రామిక వ్యర్థజలాలు, పట్టణ మురుగునీరు భూమిలోకి చొరబడకుండా పర్యవేక్షణ కఠినతరం చేయాలి. కాలుష్యాన్ని గుర్తించిన ప్రాంతాల్లో తాగునీటి కోసం ప్రత్యామ్నాయ సురక్షిత వనరులను తక్షణం అందించడంతో పాటు, కాలుష్య మూలాన్ని తొలగించే శాశ్వత చర్య చేపట్టాలి. భూగర్భజలాన్ని కాపాడటానికి చివరకు ఒక కొత్త ఆలోచన అవసరం–"ఎంత నీరు తోడాం?" అన్న లెక్కతో పాటు "ఎంత నీరు తిరిగి భూమికి ఇచ్చాం?" అన్న లెక్క కూడా ఉండాలి. వర్షపు ప్రతి చుక్కను భూమిలోకి చేర్చడం, వెలికితీసే నీటికి పరిమితి విధించడం, కాలుష్యానికి మూలాన్నే అడ్డుకోవడం–ఈ మూడు చర్యలు కలిసినప్పుడే పరిష్కారం నిలకడగా ఉంటుంది. భూమి అడుగున ఉన్న నీరు కనిపించదు; కానీ దాని మీదే మన వ్యవసాయం, ఆహారం, ఆరోగ్యం, జీవనం ఆధారపడి ఉన్నాయి. బోరు మరింత లోతుకు వెళ్లకముందే మన విధానాలు లోతుగా మారాలి.

- సి.హెచ్. ప్రతాప్

తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష

- జగిత్యాల తెలంగాణ భవన్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండా ఎగురవేసిన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాకలం) తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావా వసంత సురేష్, పార్టీ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి గీతాలాపన చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ.. కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి.. తెలంగాణ అమరవీరులకు జోహార్" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అంటేనే కేసీఆర్ అని, కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ పదవులను త్యాగం చేసి ఉద్యమానికి బలం చేకూర్చారని, తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేసి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ముందుకు నడిపించారని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో పెద్దఎత్తున అభివృద్ధి జరిగిందని, గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచారని అన్నారు.విద్యుత్ ఉత్పత్తిని పెంచి 24 గంటల విద్యుత్ సరఫరా అందించామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కరువు సమయంలోనూ సాగునీటికి ఉపయోగపడేలా నిర్మించామని జీవన్‌రెడ్డి తెలిపారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను వినియోగించుకునే అవకాశం ఉందని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు పేర్కొన్నారని ఆయన అన్నారు. కన్నెపల్లి నుంచి నీటిని పంపింగ్ చేసే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రైతులకు యూరియా విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఉమ్మడి రాష్ట్రంలో కనిపించిన యూరియా కోసం క్యూల పరిస్థితులు మళ్లీ కనిపిస్తున్నాయని జీవన్‌రెడ్డి విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షం లేవనెత్తుతున్న ప్రజా సమస్యలపై చర్చించకుండా కేసీఆర్ ఫామ్‌హౌస్ అంశాన్ని తెరపైకి తీసుకువస్తున్నారని ఆరోపించారు. "ఆంధ్ర ప్రాంతానికి తాకట్టు పెట్టిన తెలంగాణకు విముక్తి కల్పించిన తెలంగాణ ప్రదాత కేసీఆర్. తెలంగాణ భవిష్యత్ కేసీఆర్‌తోనే ముడిపడి ఉంది. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష" అని జీవన్‌రెడ్డి అన్నారు.

తెలంగాణ ప్రజలకు నిజమైన స్వేచ్ఛ - మాజీ జడ్పి చైర్ పర్సన్ దావా వసంత సురేష్

సెప్టెంబర్ 17న దావా వసంత సురేష్ మాట్లాడుతూ నిజాం పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటం, సర్దార్ వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలోని చర్యల నేపథ్యంలో 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయిందని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని ఆమె అన్నారు.
కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి చెందిందని పేర్కొంటూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు.తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ పాలనే రక్షణ. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని దావా వసంత సురేష్ అన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం

- మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



ఎండపల్లి, సెప్టెంబర్ 17 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని రాజారాం పల్లి లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణ లో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో రాజారాంపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్ర శేఖర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేష్, కార్యకర్తల సమక్షం లో జెండాను ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించడ మే ప్రజా పాలన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్ర శేఖర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేష్, పాతగూడూర్ గ్రామ సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, రవి, లచ్చయ్య, బాల్ లింగు, శ్రీనివాస్, అశోక్, రఘు, రాజయ్య, రవి, శేఖర్, అంజి, దిలీప్, గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్ర శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు.

సెప్టెంబర్ 17 దళితులకు అన్యాయం జరిగిన రోజు


- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్



బెల్లంపల్లి టౌన్, సెప్టెంబర్ 17, (ప్రజా కలం)ప్రతినిధి సెప్టెంబర్ 17న తెలంగాణ రాష్ట్ర విమోచనం, విలీనం అంటూ రకరకాల పేరుతో పాలక పార్టీలు డ్రామాలు చేస్తున్నాయని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ అన్నారు.బెల్లంపల్లి పట్టణంలోని చౌరస్తా వద్ద ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 అనేది తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు అన్యాయం జరిగిన రోజు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని బహుజనులు రాజ్యాధికారం వైపు అడుగులు వేసి రాజ్యాధికారం సాధిస్తేనే రాజ్యాంగఫలాలు అందుతాయని అన్నారు. కేంద్రంలోని ప్రధాని మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని చూస్తుందన్నారు. ఈ క్రమంలో ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో హమారా ప్రసాద్ అనే వ్యక్తి అంబేద్కర్ను కించపరుస్తూ పుస్తకం రాసి విడుదల చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగ ఫలితంగా రాజ్యాధికారం ఫలాలు అనుభవిస్తున్న దళిత ఎమ్మెల్యే ఎంపీలు అంబేద్కర్ అవమానిస్తుంటే ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం శోచనీయం అన్నారు.

వేంపేట్‌లో పోషణ మాసోత్సవం

సమతుల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం – వేంపేట్ సర్పంచ్ ప్రవీణ్ కుమార్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాకలం) పోషణ మానం కార్యక్రమంలో భాగంగా వేంపేట్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవడంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లులకు అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్ సుల్తానా మాట్లాడుతూ స్థానికంగా సులభంగా లభించే వివిధ రకాల పోషకాహార పదార్థాలతో 'మై ప్లేట్ ఫర్ ది డే' విధానాన్ని పాటించాలని సూచించారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, ఇతర లబ్ధిదారులు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు మాట్లాడుతూ తక్కువ ధరకు లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లను ప్రతిరోజూ ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ నాగార్జున, ఏఎన్ఎం కవితారాణి లబ్ధిదారులకు ఆరోగ్యం, పోషకాహారంపై పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్, వార్డు సభ్యులు చంద్రాచారి దశకంఠ రాజు, జెల్ల శ్రీనివాస్ యాదవ్, నలిమెల అంజిరెడ్డి, బీర్కుల మౌనిక మహేష్, అంగన్‌వాడీ టీచర్లు జయలక్ష్మి, అరుణ, రాజేశ్వరి, గంగాజల, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ లబ్ధిదారులు, తల్లులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పౌష్టికాహారం, ఆరోగ్యం, చిన్నారుల పోషణపై అవగాహన కల్పించారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్త



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 17(ప్రజా కలం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండలంలో ఈరోజు ట్రావీక్ శాస్త్రవేత్త డా. విజయ్ భాస్కర్‌తో కలిసి మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ వివిధ పంటల క్షేత్రాలను సందర్శించి పంటల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వరి, మొక్కజొన్న మరియు సోయాబీన్ పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు.మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు యాజమాన్య పద్ధతులు, సోయాబీన్ పంటలో పల్లాకు తెగులు నివారణ మరియు యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు.వరి పంటలో నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పంట ఆరోగ్యంగా అభివృద్ధి చెందేందుకు ఆల్టర్నేట్ వెట్టింగ్ అండ్ డ్రయింగ్ ఆడ్ పద్ధతిని పాటించాలని సూచించారు. అలాగే పరిశోధనా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న అధిక దిగుబడినిచ్చే వరి,ఇతర పంటల రకాలను రైతులు సాగు చేయాలనిశాస్త్రవేత్త సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు వినోద్, సాగర్, రైతులు సొల్లు ముత్యాల్ రెడ్డి, గుజ్జుల రమేష్, తీగల సత్యం, పిట్టల వంశీ, పడాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

- స్వర్ణకార సంఘంలో విశ్వకర్మ విగ్రహ చర ప్రతిష్ట



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాకలం)మెట్‌పల్లి పట్టణంలోని స్వర్ణకార, మనుమయ సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు.ఈసందర్భంగా స్థానిక స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వకర్మ భగవాన్ విగ్రహ చర ప్రతిష్ట కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా..విశ్వబ్రాహ్మణ పురోహితులు వంగళ మారుతి ఆచారి వేద మంత్రోచ్చారన మధ్య ఉదయం గణపతి పూజా, పుణ్యాహవచనం,విశ్వకర్మ ద్వాజారోహనం,బ్రహ్మకలిశ స్థాపన,మనుమయాది పంచామూర్తుల ఆరాధన,విశ్వకర్మ పూజా హోమం,తధనంతరం మంగళహారతి, మంత్ర పుష్పం,తీర్థ ప్రసాద వితరణ, వినాయక, విశ్వకర్మ అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు వంగళ మహేష్, ప్రధాన కార్యదర్శి తోగిటి విద్యాసాగర్,ఉపాధ్యక్షులు శ్రీపాద సతీష్, సహాయ కార్యదర్శి కలికోట లక్ష్మణ్, మెట్ పల్లి సిల్వర్ మర్చంట్,వెండి బంగారు వర్తక సంఘం అధ్యక్షులు తోగిటి రమేష్, బిజ్జారపు నవీన్,ప్రధాన కార్యదర్శులు కోటగిరి తిరుమల్,తిప్పర్తి వెంకటేష్,ఉపాధ్యక్షులు బిజ్జారపు రఘు నాథ్, గాలిపెళ్ళి నాగరాజు,కోశాధికారులు తునికి శ్రీనివాస్,ఇల్లేందుల ఉదయ్, నాయకులు తునికి భూమయ్య,నాంపల్లి మారుతి,ఏశేశ్వరం వెంకట నర్సయ్య,దురిశెట్టి నటరాజ్,తిప్పవరం అశోక్,స్వర్ణకార, కార్మిక సంఘం,వ్యాపార సంఘాల సభ్యులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం..

మల్లాపూర్, సెప్టెంబర్ 17 (ప్రజా కలం ప్రతినిధి): మల్లాపూర్ మండలం లోని వాల్గొండ తండా గ్రామపంచాయతీ ఆవరణలో బీఆర్ఎస్ అధ్యక్షులు ఇస్లావత్ బలరాం నాయక్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు, కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ పిలుపుతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ బీఆర్ఎస్ నాయకులు సిద్ధ బాలరాజ్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ చేసిన సేవలను ఎట్టీలు గుర్తుంచుకోవాలన్నారు. గతంలో తండాలు, గూడెం లకు ప్రత్యేక ఉనికి లేకపోగా 3,146 తండాలు, గూడెం లను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి స్వపరిపాలన కల్పించారని తెలిపారు. అలాగే ఎట్టీ రిజర్వేషన్‌ను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సబ్బాని గంగారాం, సుంచు శ్రీకాంత్, రజిత, జోష్, మాయెల్, గంగరాజం తదితరులు పాల్గొన్నారు.



భూ వ్యవహారంలో ఆరోపణలు అబద్ధం

- ఒంటరి మహిళనని వేధిస్తే ఊరుకోను
- గాజుల నాగభూషణం ఆరోపణలను ఖండించిన బాధితులు



పెద్దపల్లి:సెప్టెంబర్17:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) గాజుల నాగభూషణం తమపై చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని, కేవలం డబ్బుల కోసమే తమపై బురదజల్లుతూ బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నాడని బాధిత రైతు అరపెల్లి శారదతో పాటు మధ్యవర్తులు దయ్యాల శివ,కుక్క కనకరాజు ఖండించారు.గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శారదకు చెందిన 10 గుంటల భూమి క్రయవిక్రయాల వ్యవహారంలో ఎలాంటి మోసం జరగలేదని,ఒప్పందం ప్రకారమే నగదు లావాదేవీలన్నీ పూర్తయ్యాయని స్పష్టం చేశారు.ఈ డీల్‌లో కుమార్ ఏజెంట్‌గా వ్యవహరించారని,రావలసిన కమిషన్‌ను కూడా నాగభూషణానికి ఇచ్చేశామని తెలిపారు.అసలు ఈ వ్యవహారంతో సంబంధం లేని కొలిపాక శ్రీనివాస్‌తో పాటు తమపై ఆరోపణలు చేయడం సరికాదని హితోపలికారు.ఒంటరి మహిళనైన తనను,తన భూమి వ్యవహారాన్ని మీడియా ముందుకు లాగి పరువు తీస్తున్నారని శారద ఆవేదన వ్యక్తం చేస్తూ,నాగభూషణం ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో కుక్క నరేందర్,కుక్క అశోక్,మొహరాజ్ పాల్గొన్నారు.

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ..



మల్లాపూర్, సెప్టెంబర్ 17 (ప్రజా కలం ప్రతినిధి)ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్త ధామ్ రాజ్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎగ్గరపు లింబాద్రి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు.ఈ సందర్భంగా ప్రజా సేవ, గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమంపై సర్పంచ్ మాట్లాడారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యాసంస్థల సిబ్బంది, గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వంశీధర్ రెడ్డి , ఉపసర్పంచ్ హరీష్, వార్డు సభ్యుడు రాంచందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



మల్లాపూర్, సెప్టెంబర్ 17 (ప్రజా కలం ప్రతినిధి) తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పారిశుద్ధ్యంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్,పాలకవర్గ సభ్యులు ముష్కరి రమేష్, భుక్యా శేఖర్, అరికుప్పల చిన్న రాజం, ముత్యాల గంగా రాజం, కాషవత్తుల గంగా రెడ్డి, అల్లె లత-చంద్రయ్య, ఏనుగు లక్ష్మి ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి కళాశాల విద్యార్థులకు ఎంబీబీఎస్ సీట్లు



పెద్దపల్లి:సెప్టెంబర్ 17:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పట్టణంలోని ప్రముఖ గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి ఎంబీబీఎస్ సీట్లు సాధించారు.ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ నిర్వహించిన ఫేజ్-2 కౌన్సెలింగ్‌లో రాష్ట్రస్థాయిలో పి.బాలాజీ-1326 ర్యాంక్, పి.సింధు-2889 ర్యాంక్ అత్యుత్తమ ఫలితాలు సాధించి ఎంబీబీఎస్ సీట్లు పొందినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సురేష్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.సాధారణ విద్యార్థులను సైతం అత్యుత్తమ వైద్యులుగా తీర్చిదిద్దేలా కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చైర్మన్ తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు వైద్యరంగంలో సమాజానికి ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు.అధ్యాపకులు అందించిన ప్రత్యేక శిక్షణ,మెలకువలు,సరైన సూచనల వల్లే తాము ఈ స్థాయికి చేరుకున్నామని, ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల విద్యార్థులు బాలాజీ,సింధు ఆనందం వ్యక్తం చేస్తూ కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

ఇకపై సభ్యత్వాలు ఉచితం

- పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తీర్మానం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం సూచన మేరకు నిర్ణయం
- అనారోగ్యానికి గురైన జర్నలిస్టులు ఆరగిద్ద అనిల్, సబ్ ఎడిటర్ ప్రదీప్ కు ఆర్థిక సాయం
- మీడియా సమావేశంలో నిర్ణయాలు వెల్లడించిన అధ్యక్ష, కార్యదర్శులు



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 17:

మహబూబ్ నగర్ సెప్టెంబర్ 17: జర్నలిస్ట్ లకు ఆపద సమయంలో అండగా ఉండాలనే సదుద్దేశంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు ఏర్పాటు చేసిన పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘం సభ్యత్వం ఇకమీదట ఉచితంగా చేయనున్నట్లు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వాకిట అశోక్ కుమార్, మల్లు మధుసూదన్ రెడ్డితో పాటు సభ్యులు తీర్మానం చేశారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సంక్షేమ సంఘం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి పలు తీర్మానాలు చేసినట్లు వెల్లడించారు. పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన సమయంలో సభ్యత్వ రుసుము రూ. 1000గా నిర్ణయించడం జరిగిందని, తదనంతరం జర్నలిస్టుల నుంచి వస్తున్న వినతులు, పలువురు అభ్యర్థుల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు సభ్యత్వ రుసుము లేకుండానే ఉచితంగా సభ్యత్వాలు అందజేయాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. ఇప్పటికే వెయ్యి రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి తిరిగి వాపసు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే సోమవారం నుంచి పది రోజులపాటు సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ భవన్ (మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్)లో సభ్యత్వాలు తీసుకునేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్యానికి గురైన జర్నలిస్టు ఆరగిద్ద అనిల్ సతీమణికి, సబ్ ఎడిటర్ ప్రదీప్ కు ఆర్థిక సాయం అందించేందుకు కమిటీ తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. సభ్యత్వం ఉచితంగా చేయాలని నిర్ణయించిన దృష్ట్యా ప్రతి ఒక్కరూ తమ వివరాలను పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘంలో నమోదు చేసుకోవాలని, ఇకమీదట సభ్యత్వం నమోదు చేసుకోలేని వారికి ఆర్థిక సాయం అందజేయడం జరగదు అని సభ్యులు తెలిపారు. ఇకనైనా సంక్షేమ సంఘం ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని, అనవసర రాజకీయాలకు వెళ్లకుండా, కొందరు కావాలనే చేస్తున్న ప్రచారాలను నమ్మకుండా ఆపద ఉన్నప్పుడే సంక్షేమ సంఘాన్ని గుర్తు చేసుకోవడం కాకుండా అంతా కలిసి ఒక్కటిగా ఉంటూ సభ్యత్వాలు నమోదు చేసుకోవాలని కమిటీ సభ్యులు జర్నలిస్టులను కోరారు.

సమావేశంలో సభ్యులు యాదగిరి, పల్లెమోని యాదయ్య, రమాకాంత్ రెడ్డి, సంతోష్ కుమార్, సతీష్, సతీష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల నిమజ్జనానికి కృత్రిమ కుంటలను వినియోగించాలి

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 17:

వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమకు సమీపంలో ఏర్పాటు చేసిన కృత్రిమ బేబి కుంటలను (ఆర్టిఫిషియల్ బేబీ పాండ్స్) వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు.చిన్న, మధ్య తరహా వినాయక విగ్రహాలను ఆయా కృత్రిమ బేబీ కుంటల్లో నిమజ్జనం చేసి జిల్లా యంత్రాంగం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ముఖ్యంగా విగ్రహాల నిమజ్జనం కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా పలు ప్రాంతాల్లో చెరువులు, కుంటలు ఎండిపోవడంతో వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు జడ్చర్ల, దేవరకద్ర, భూత్పూర్ మున్సిపాలిటీల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కృత్రిమ బేబీ కుంటలను ఏర్పాటు చేశారు. చిన్న, మధ్య తరహా విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు ఆయా ప్రాంతాల్లో సిద్ధం చేశారు. మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన కృత్రిమ బేబీ కుంటలులిమహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అప్పన్నపల్లి సమీపంలోని మయూరి పార్క్ ఎదురుగా గంగోస్కుంట వద్ద రెండు పెద్ద కృత్రిమ బేబీ కుంటలను ఏర్పాటు చేశారు. అలాగే పంచవటి స్కూల్ సమీపంలోని పార్క్ స్థలంలోనూ కృత్రిమ బేబీ కుంటలను ఏర్పాటు చేశారు. వీటిలో చిఇన మధ్య తరహా విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు అధికారులు తగిన చర్యలు తెసుకున్తున్నారు. అలాగే ఐదు అడుగులకు పైగా ఎత్తు ఉన్న పెద్ద గణపతి విగ్రహాలను బైపాస్ రోడ్డు సమీపంలో నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన వాహనాల వద్దకు తీసుకురావాలని అధికారులు ప్రజలకు సూచించారు. అక్కడి నుంచి ఆయా విగ్రహాలను ప్రభుత్వ వాహనాల్లో బీచుపల్లికి తరలించి నిమజ్జనం చేయనున్నారు.మహబూబ్‌నగర్ సమీపంలోని చిన్నదర్పల్లి చెరువులోనూ వినాయక విగ్రహాల నిమజ్జనానికి అధికారులు ఏర్పాట్లు చేశారు.లిదేవరకద్ర మున్సిపాలిటీలోలిదేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో స్టేషన్ రోడ్‌లోని చర్చి సమీపంలో బేబీ కుంటను ఏర్పాటు చేశారులిజడ్చర్ల మున్సిపాలిటీ లోలిజడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కార్యాలయం వద్ద, బీసీ హాస్టల్ వెనుక ఉన్న మూడో వార్డు పార్కులో, 8వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీ పార్కులో కృత్రిమ బేబీ కుంటలను ఏర్పాటు చేశారు. భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాందాస్ తండాలోనూ కృత్రిమ బేబీ కుంటను ఏర్పాటు చేశారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ప్రజలు జిల్లా యంత్రాంగం సూచించిన నిబంధనలను పాటిస్తూ, తమకు సమీపంలోని కృత్రిమ బేబీ కుంటలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు. కృత్రిమ బేబీ కుంటలను వినియోగించడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడాలని కలెక్టర్ అన్నారు.

ఉపసర్పంచ్‌ల ఆత్మగౌరవాన్ని కాపాడాలి

- బొట్ల కార్తీక్ డిమాండ్



తల్లాడ సెప్టెంబర్ 17, ప్రజా కలం న్యూస్

సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి ఉపసర్పంచ్ ల సమావేశం గురువారం తల్లాడ మండల కేంద్రంలో జరిగింది.సత్తుపల్లి నియోజకవర్గంలో ఉప సర్పంచ్‌లకు గ్రామ పంచాయతీలలో తగిన ప్రాధాన్యత, గౌరవం ఇవ్వాలని వారి హక్కులను కాపాడాలని తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ డిమాండ్ చేశారు.తల్లాడలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సుభాషిణి అధ్యక్షతన జరిగిన సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి ఉపసర్పంచ్‌ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కొందరు సర్పంచ్‌లు ఉపసర్పంచ్‌లపై లేనిపోని ఆరోపణలు చేస్తూ,చెక్ పవర్ తొలగించాలని కలెక్టర్లు,మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వడం బాధాకరమన్నారు. ఉపసర్పంచ్‌లుగా తాము గెలిచినప్పుడే గ్రామంలో తమకు, తమ కుటుంబాలకు ఆత్మగౌరవం నిలిచిందని, అటువంటి తమను ఇప్పుడు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు.గ్రామ పంచాయతీలలో వేసే శిలాఫలకాలపై ఉపసర్పంచ్‌ల పేర్లు ప్రచురించడం లేదని, సర్వసభ్య సమావేశాలకు సమాచారం ఇవ్వడం లేదని,నిర్ణయాలు, తీర్మానాల్లో సంతకాలు తీసుకోకుండా కేవలం నోట్ ఫైళ్లపై సంతకాలు పెట్టమంటున్నారని మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు కొన్ని డిమాండ్ లను తీర్మానం చేశారు. గ్రామ పంచాయతీల సర్వసభ్య సమావేశాలకు ఉపసర్పంచ్‌లను తప్పనిసరిగా ఆహ్వానించాలి. పంచాయతీ అభివృద్ధి తీర్మానాలు మరియు అన్ని నిర్ణయాల రికార్డులలో ఉపసర్పంచ్‌ల సంతకాలు తప్పనిసరి చేయాలి.గ్రామ పంచాయతీ మండల స్థాయి సర్వసభ్య సమావేశాలకు ఉపసర్పంచ్‌లకు పిలుపునిచ్చి వారి గ్రామాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పించాలి.సమావేశం అనంతరం ఉపసర్పంచ్‌ల సంఘంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న నాయకులకు నూతన బాధ్యతలు అప్పగించారు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వెంకటరెడ్డి,సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా తల్లాడ హెడ్‌క్వార్టర్ ఉపసర్పంచ్ లక్ష్మారెడ్డిని నూతనంగా నియమించి నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నూతనంగా రాష్ట్ర, నియోజకవర్గ, మండల స్థాయిల్లో ఎన్నిక కాబడిన ఉప సర్పంచ్ లకు రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తిక్ శాలవాలు కప్పి ఘనంగా సన్మానించి, సత్కరించారు. అనంతరం సాదరంగా కమిటీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మందపాటి వెంకటరెడ్డి,ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఇనపనూరి సుహాసిని,సత్తుపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ కర్నాటి లక్ష్మారెడ్డి,తల్లాడ మండల అధ్యక్షులు పైడిపల్లి జగన్, కల్లూరు మండల అధ్యక్షులు ఫైళ్ళ రామకృష్ణ, నాయకులు వెంకటరెడ్డి,కృష్ణారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు (కె.వి), ఇంజం కృష్ణార్జునరావు బాలశౌరి,చింటూ, బాబు,రాధాకృష్ణ తదితర ఉపసర్పంచ్‌లు, పెద్దలు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనానికి వట్టి వాగులో పూడికతీత పనులు ప్రారంభం

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాకలం): వినాయక నిమజ్జనోత్సవాలను దృష్టిలో ఉంచుకొని మెట్‌పల్లి పట్టణంలోని మహాలక్ష్మమ్మ దేవాలయ ప్రాంగణంలో గల వట్టి వాగులో పూడికతీత పనులను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఎర్త్ మూవర్స్ (ఎక్స్‌కవేటర్ల) సహాయంతో వాగులో పేరుకుపోయిన పూడికను తొలగించే పనులను చేపట్టారు. వినాయక నిమజ్జన సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ పనులు చేపట్టినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. నిమజ్జన ప్రాంతంలో పారిశుద్ధ్యం, భద్రత, మౌలిక వసతుల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కమిషనర్, డీఈ, ఏఈ, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి



ధర్మారం, సెప్టెంబర్ 17 : (ప్రజా కలం ప్రతినిధి)

మండల కేంద్రంలోని వ్యవ సాయ మార్కెట్ యార్డు లో నిర్వహించిన విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో గురువారం రోజున రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ జయంతి ఉత్సవాల సందర్భంగా విశ్వకర్మలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం తరఫున విశ్వ కర్మలకు అన్ని విధాల సహకరిస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఈ సంద ర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో విశ్వకర్మ సంఘం ధర్మారం మండల అధ్యక్షులు వెంకటేష్, ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షులు శ్యాంసుందర్ తో పాటు ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రూప్ల నాయక్, మండలం లోని పలువురు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విశ్వకర్మలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

కలెక్టరేట్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన మైనారిటీ వెల్ఫేర్ మంత్రి అజాహారుద్దీన్ పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాకలం) ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైనారిటీ వెల్ఫేర్ మంత్రి అజాహారుద్దీన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్‌తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్‌లో ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి ఆజారోద్దీన్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింత చేరువయ్యేలా అధికారులు, పర్యవేక్షించాలని సూచించారు.

76,58,59 జీవోలను ప్రారంభించాలి

- మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి టౌన్ , సెప్టెంబర్ 17, (ప్రజాకలం) ప్రతినిధి..బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన జీవో 76, 58, 59 లను ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పార్టీ శ్రేణులతో తో కలిసి గురువారం ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లిలో దీర్ఘకాలంగా సింగరేణి స్థలాలో నివాసముంటున్న ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం జీవో 76 ద్వారా శాశ్వత పట్టాలు అందించిందన్నారు. జీవో 58, 59 ద్వారా పట్టాలు అందించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 7000 దరఖాస్తుల రాగా 5000 మంది లబ్ధిదారులకు 76 జీవో ద్వారా పట్టాల అందించామన్నారు. 2000 మంది దరఖాస్తు చేసుకొని ఉన్నారని, వారికి కూడా శాశ్వత పట్టాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

డాక్టర్ రఘు కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజా కలం):


పట్టణానికి చెందిన డాక్టర్ రఘు మాతృమూర్తి చిట్టినేని పుష్పలత ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు గురువారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పుష్పలత మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆయన ఆకాంక్షించారు.



తెలంగాణ విమోచన దినోత్సవం లో జాతీయ జెండా ను ఆవిష్కరించిన అభినవ్ భాస్కర్

హనుమకొండ సెప్టెంబర్ 17 ప్రజా కలం ప్రతినిధి : తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ డా.దాస్యం అభినవ్ భాస్కర్ అధ్వర్యంలో వడ్డేపల్లి పోస్ట్ ఆఫీస్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ





కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కోలన్ సంతోష్ హాజరయ్యారు. అనంతరం.. బిజెపి నాయకులు చింతిరెడ్డి వివేక్ రెడ్డి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా లైవ్ స్క్రీన్స్ ద్వారా తెలంగాణకు అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ "ఉచిత చాయ్ తాగండి.తెలంగాణకు మోదీ ఏం ఇచ్చారో తెలుసుకోండి!"అనే సందేశంతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరోత్తం రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కూతురు రాజు,ప్రధాన కార్యదర్శి సంద్ర మధు,కార్యదర్శి అరణ్య రెడ్డి, ఎస్.సి మోర్చా జిల్లా అధ్యక్షులు పద్మ,రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు రుత్విక్,జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు,కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



(వరంగల్/ పర్వతగిరి) సెప్టెంబర్ 17, ప్రజాకణం ప్రతినిధి:

వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం రావూరు గ్రామానికి చెందిన కంటెస్టెంట్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య రవి, యూత్ నాయకులు బధవత్ గణేష్, బానోత్ నితిన్, సూర్య తదితరులు 1000 రోజులు గడిచిన ప్రజలకు ఇచ్చిన ఎగనామం పెట్టి అన్ని వర్గాల రాష్ట్ర ప్రజల గోస పంచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీద విరక్తి వచ్చి తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం, పోడు భూముల హక్కులు కల్పించడం, విద్య, ఉపాధి, పారిశ్రామిక ప్రోత్సాహం అందించడం, గిరిజనుల సమగ్ర అభివృద్ధి, ఆత్మగౌరవమే లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన నాయకుడు కేసీఆర్ గారి మీద అభిమానంతో బీ.ఆర్.ఎస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్. ఈ కార్యక్రమంలో రావూరు గ్రామ సర్పంచ్ బద్రమ్మ, గ్రామశాఖ అధ్యక్షులు యాకన్న, తదితర మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా రాధాకృష్ణ



గద్వాల ప్రతినిధి,
సెప్టెంబర్ 17 (ప్రజా కలం):

గద్వాల మండల ఉప సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రేపల్లి గ్రామ ఉపసర్పంచ్ రాధాకృష్ణను గద్వాల మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా ఉపసర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ పరమాల నాగరాజు ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ అధ్యక్షతన మండల కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంధం పురుషోత్తం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కటకం స్వప్న ఆదేశాల మేరకు ఈ ఎన్నిక నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా చిట్టెమ్మ హన్మంతురెడ్డి, సంగాల, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అనంతపురం సురేందర్, జనరల్ సెక్రటరీగా ఎం.డి. రజాక్ ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా దాసన్న (మేలచెరువు), సత్యమ్మ రాముడు (గోనుపాడు), రాముడు (బసరచెరువు), నారాయణ (కొండపల్లి), హనుమన్న (మదనపల్లె)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులు ఉపసర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

కేసీఆర్‌కు పాలాభిషేకం

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా కలం): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మద్దెలబండ చిన్నతండా గ్రామపంచాయతీలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు గురువారం పాలాభిషేకం నిర్వహించారు. గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా మల్దకల్ మండల బీఆర్ఎస్ నాయకుడు డి. శేఖర్ నాయుడు మాట్లాడుతూ తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో స్థానిక పాలనకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. తండాల ప్రజల ఎన్నో ఏళ్ల కల సాకారమైందని తెలిపారు. గ్రామపంచాయతీల ఏర్పాటుతో స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునే అవకాశం ఏర్పడిందన్నారు.

ఈ కార్యక్రమంలో రాములు నాయక్, చెగిన నాయక్, ఉమేష్ నాయక్, చంద్రమ్మ, దేవుళ్ల నాయక్, లక్ష్మన్న, వీరేష్ గౌడ్, మునెప్ప, హరి నారాయణతో పాటు బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

– సేవా కార్యక్రమాలతోనే మోదీకి నిజమైన పుట్టినరోజు కానుక
– ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



ఐనవోలు, సెప్టెంబర్ 17:– (ప్రజాకలం ప్రతినిధి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఐనవోలు మండల కేంద్రంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షులు మాదాసు ప్రణయ్ ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రధాని మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఆసుపత్రిలో పండ్ల పంపిణీ.. అనంతరం ఐనవోలు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వారి సహాయకులకు పండ్లు పంపిణీ చేశారు. సమాజ సేవలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు.అనంతరం మండల కేంద్రంలో కేక్‌కట్ చేసి ప్రధానమోదీ జన్మదిన వేడుకలను నిర్వహించారు.

దేశ ప్రగతికి మోదీ కృషి

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ ప్రపంచ దేశాల్లో భారతదేశ కీర్తిని ఇనుమడింపజేస్తున్న నాయకుడు నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా అట్టడుగు వర్గాలు, ప్రజలకు సేవ చేయడమే నిజమైన పుట్టినరోజు కానుకగా భావించి సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మడ్డి రవితేజ గౌడ్, అనుముల ఆగారెడ్డి, సీనియర్ నాయకులు గుండెకారి కోటేశ్వరరావు, బొల్లెపల్లి మహేష్ గౌడ్, కార్యక్రమ కన్వీనర్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వేముల ప్రభాకర్ పటేల్, మండల ఉపాధ్యక్షులు నరిగే రాజేష్, గుబ దేవేందర్, గుండబోయిన నరసింహగౌడ్, కొట్టం మోహన్ రెడ్డి, కోట కిరణ్ గౌడ్, అమరావతి నాగరాజు, సూదుల రవీందర్ రెడ్డి, గోనే రమణ, మరాఠి రమేష్, ఇలసారపు హరిప్రసాద్, నోముల రాము, విక్రమ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తీవ్రమైన న్యుమోనియాతో ప్రాణాపాయ శ్వాస వైఫల్యం

యశోదవైద్యుల విజయవంతమైన చికిత్స - పల్మనాలజిస్ట్ డాక్టర్ ప్రణయ్ సాయి చంద్రగిరి

హనుమకొండ సెప్టెంబర్ 17 ప్రజా కలం ప్రతినిధి

తీవ్రమైన న్యుమోనియాతో ప్రాణాపాయ శ్వాస వైఫల్యంరేషియో 115కు పడిపోయిన మధ్య వయస్సు మహిళకు శ్వాస సహాయంతో మలక్ పేట్ యశోదా వైద్యుల విజయవంతమైన చికిత్స కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ ప్రణయ్ సాయి చంద్రగిరి అన్నారు. గురువారం హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ప్రణయ్ సాయి చంద్రగిరి మాట్లాడుతూ..కొన్ని రోజులుగా జ్వరం కొనసాగుతూ, దానికి తోడు ఆయాసం పెరుగుతుంటే సాధారణ ఇన్ఫెక్షన్గా భావించి నిర్లక్ష్యం చేయకూడదు.తీవ్రమైన న్యుమోనియా రెండు ఊపిరితిత్తులను ప్రభావితం చేసి రక్తంలోకి ఆక్సిజన్ చేరే ప్రక్రియను తీవ్రంగా దెబ్బతీసి, ప్రాణాపాయమైన అక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్ శ్వాస వైఫల్యానికి దారితీయవచ్చు. ఇలాంటి అత్యంత క్లిష్టమైన పరిస్థితిలో మధ్య వయస్సు మహిళ మలకేపేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా చికిత్స అందించారు. వారం రోజులుగా విడతలవారీగా జ్వరం, తలనొప్పి, రెండు రోజులుగా గ్రేడ్–3 ఆయాసం, ఒకరోజుగా నడుము పక్కభాగంలో నొప్పితో ఆమె ఆసుపత్రికి వచ్చారు. పరీక్షల్లో రెండు ఊపిరితిత్తుల్లో తీవ్రమైన కమ్యూనిటీ అక్వైర్డ్ న్యుమోనియా, రేషియో 115లో తీవ్రమైన టైప్–1 రెస్పిరేటరీ



ఫెయిల్యూర్ ఉన్నట్లు గుర్తించారు.

ఈ కేసులో సరైన సమయంలో శ్వాస సహాయం మానిటరింగ్ సమన్వయంతో కూడిన క్రిటికల్ కేర్ చికిత్స ద్వారా అత్యంత క్లిష్టమైన దశలో రోగికి అవసరమైన సహాయం అందించగలిగామని పేర్కొన్నారు. తీవ్రమైన న్యుమోనియా కొన్ని సందర్భాల్లో వేగంగా విషమించి శ్వాస వైఫల్యం వంటి ప్రాణాపాయ పరిస్థితులకు దారితీయవచ్చని మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది, జ్వరం తగ్గకుండా కొనసాగడం, ఆయాసం పెరగడం, వేగంగా శ్వాస తీసుకోవడం లేదా ఆక్సిజన్ సాచ్యురేషన్ తగ్గడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి, ప్రశాంత్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం...

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు




(వరంగల్/పర్వతగిరి) సెప్టెంబర్ 17, ప్రజాకలం ప్రతినిధి: తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన వీరుల త్యాగాలను స్మరిస్తూ తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పర్వతగిరి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు హార్కవత్ వినోద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కూడికల శ్రీధర్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాటోత్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కుల కోసం ఎంతోమంది త్యాగాలు చేశారని, వారి స్ఫూర్తిని నేటి తరాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, తెలంగాణ రాష్ట్రం కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బత్తిని దేవేందర్, జాటోత్ రవి నాయక్, మండల ఉపాధ్యక్షుడు తొర్రి లక్ష్మణ్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఏడెల్లి సుధాకర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ముంజాల రాజ్‌కుమార్, ఐటీ సెల్ ఇన్‌చార్జి పెండ్యాల వంశీకృష్ణ, పర్వతగిరి బీజేవైఎం అధ్యక్షుడు గొల్లపల్లి సంతోష్, సీనియర్ నాయకులు విరారపు పిచ్చిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, సాంబయ్య, బొల్లం రాజారామ్, చీమల చంద్రయ్య, వడ్లకొండ నవీన్, పాయిలి యాకయ్య, తోట రాజు, దేవేందర్, గొర్ల రాములు, దేసు రామ్, ఇర్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

కరెంటు కోసం రైతుల కన్నీరు.. ఎండిపోతున్న పంటలు

– పంటను కాపాడుకోలేక పొలంలో పశువులను మేపుతున్న రైతు

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా కలం): కష్టపడి సాగు చేసిన పంట చేతికొచ్చే సమయంలో విద్యుత్ సమస్య రైతులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సక్రమంగా అందక వరి నాటు ఎండిపోతుండటంతో జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండల కేంద్రానికి చెందిన రైతు దోమరి రమేష్ తన పొలంలో పశువులను మేపుతున్న ఘటన గురువారం చోటుచేసుకుంది. రైతు దోమరి రమేష్ తండ్రి ఈరన్న మూడు ఎకరాల్లో వరి నాటు వేశారు. పంటకు నీరు అందించేందుకు విద్యుత్ అవసరమైనప్పటికీ సరఫరా సక్రమంగా లేకపోవడంతో వరి నాటు ఎండిపోతుందని రైతు తెలిపారు. పంటను కాపాడుకోలేని పరిస్థితి ఏర్పడటంతో పొలంలో పశువులను వదిలి మేపుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీల ఖర్చులు, ఎరువులు, పురుగుమందుల ఖర్చులు పెరిగినా అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్నామని రైతులు తెలిపారు. తీరా పంటకు నీరు అందించాల్సిన సమయంలో విద్యుత్ సక్రమంగా అందకపోవడంతో పెట్టుబడులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని



వాపోయారు. రైతుల బాధలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాను పెంచేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు వెంటనే స్పందించి వ్యవసాయానికి సరిపడా విద్యుత్ అందించి పంటలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

తెలంగాణ సాయుధ పోరాటం మత పోరాటం కాదు

– బీజేపీ, ఆర్ఎస్ఎస్ చరిత్రను వక్రీకరిస్తున్నాయి:
– బొట్ల చక్రపాణి,కాడబోయిన లింగయ్య



ఐనవోలు, సెప్టెంబర్ 17:– (ప్రజాకలం ప్రతినిధి)

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందూ–ముస్లిం పోరాటం కాదని, నిజాం రాచరికం, భూస్వాములు, దొరల దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల చక్రపాణి అన్నారు.సాయుధ పోరాట ముగింపు సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించి, గుండెకారి మహేందర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. 1946 నుంచి 1951 వరకు సాగిన ఈ పోరాటంలో వేలాది మంది ప్రాణత్యాగం చేశారని, భూమి కోసం, ప్రజల హక్కుల కోసం అనేక వర్గాల ప్రజలు పోరాడారని పేర్కొన్నారు. సీపీఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ ఈ పోరాటంలో ముస్లింలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రాణత్యాగాలు చేశారని తెలిపారు. చరిత్రను మతపరమైన పోరాటంగా చిత్రీకరించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కే. నారాయణరెడ్డి, గుండెకారి బాబురావు, దీకొండ ఉప్పలయ్య, గబ్బెట రామ్‌కుమార్, బోళ్ల వెంకటస్వామి, సీఐటీయూ మండల కన్వీనర్ గుండెకారి రాజేశ్వరరావు, బొమ్మకంటి యాకయ్య, లెంకల నరసయ్య, కే. కవిత, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

4వ బెటాలియన్ TGSP లో ఘనంగా 'ప్రజా పాలన దినోత్సవం

హనుమకొండ సెప్టెంబర్ 19 ప్రజా కలం ప్రతినిధి

మామునూర్ లోని 4వ బెటాలియన్ లో 'ప్రజా పాలన దినోత్సవం'ను ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వీరన్న ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ విముక్తి పొంది,ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పడిన చారిత్రాత్మక సందర్భాన్ని స్మరించుకున్నారు.సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ఆపరేషన్ పోలో అనే సైనిక చర్య ద్వారా హైదరాబాద్ రాజ్యాన్ని భారత యూనియన్ లో



విలీనం చేశారు.నిజాం నిరంకుశత్వానికి,అరాచక పాలనకు చరమగీతం పలికాడు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాజ్యం భారత యూనియన్ లో విలీనమైంది. సెప్టెంబర్ 17న ప్రజా పరిపాలన దినోత్సవం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలియజేశారు.నాటి సాయుధ పోరాట వీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు.ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణలో సేవలందించడమే పోలీసుల ప్రథమ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ విజయ్,కార్తీక్,రవి,వెంకటేశ్వర్లు, అధికారులు,పోలీస్ సిబ్బంది, మినిస్టీయల్,యూనిట్ మెడికల్ స్టాఫ్ పాల్గొన్నారు.

ఆసుపత్రి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా కలం): జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపయోగంగా ఉన్న భవనాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడంతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలు, సిటీ స్కాన్, ల్యాబొరేటరీ, వైద్య పరికరాలను పరిశీలించారు. సిటీ స్కాన్ సేవలను సమర్థవంతంగా వినియోగించాలని, ఇన్‌పేషెంట్లకు ప్రాధాన్యతనిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. రోగుల రద్దీని నియంత్రించేందుకు టోకెన్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణంలోని ఖాళీగా ఉన్న సిబ్బంది క్వార్టర్స్, ఇతర భవనాలను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. భవనాల స్థిరత్వాన్ని ఇంజినీరింగ్ అధికారులు పరిశీలించి నివేదిక అందించాలని ఆదేశించారు. పిల్లలకు అందించే వైద్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు అందుబాటులో ఉన్న గదులను వినియోగించుకోవాలని తెలిపారు.ఆసుపత్రి ప్రధాన ప్రవేశ మార్గాన్ని రోగులు, అంబులెన్స్‌లు, ఇతర వాహనాలకు అనుకూలంగా ఉండేలా పునఃపరిశీలించాలని, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించి పార్కింగ్‌కు ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అవసరమైన మరమ్మతులు, శానిటేషన్, సుందరీకరణ పనులు చేపట్టాలని తెలిపారు.ఆసుపత్రి అభివృద్ధి పనులకు రూ.50 లక్షల నిధులు మంజూరైనప్పటికీ పనులు పూర్తి చేయడంలో జాప్యం జరగడం సరికాదని కలెక్టర్ అన్నారు. కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోతే కారణాలను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించి ఆసుపత్రి సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్, ఆసుపత్రి పర్యవేక్షకులు ఝాన్సీ లక్ష్మి, ఆర్ఎంవో వెంకట దాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్కూర్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

- గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా కలం): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని గురువారం



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ ప్రజల హక్కులు, స్వేచ్ఛ కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటం, వారి ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, స్వాభిమానం, హక్కుల కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఎల్కూర్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుభావతి, ఉపసర్పంచ్ తిమ్మప్ప, వార్డు సభ్యుడు సోంసుందర్, మాజీ జడ్పీటీసీ భాస్కర్, వెటర్నరీ రాము, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా విశ్వబ్రహ్మణ సంఘం ఎన్నికలు



నిర్మల్ సెప్టెంబర్ 17 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

కుబీర్ మండలం పార్డి (బి) గ్రామంలో గురువారం విశ్వబ్రహ్మణ సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు.ఈ ఎన్నిక లో అధ్యక్షులుగామండజీ లింబద్రి. ఉపాధ్యక్షులుగా కట్టాల నారాయణ గౌరవఅధ్యక్షులుగా హతగాలే చంద్రకాంత్ ప్రధాన కార్యదర్శిగా చింతల చిరంజీవి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ సంఘం మండల అధ్యక్షులు కట్టాల లక్ష్మణ్ మాజీ జి.సాయినాథ్, గ్రామ విశ్వబ్రాహ్మణ మాజీ అధ్యక్షులు బ్రహ్మ దాస్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో గణనాథునికి కలెక్టర్ భవేశ్ మిశ్రా ప్రత్యేక పూజలు

నిర్మల్ సెప్టెంబర్ 17 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) కలెక్టరేట్‌లో ప్రతిష్ఠించిన



వినాయకుడికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి పూజలు చేసి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పూజారులు కలెక్టర్‌కు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రాథోడ్ రమేష్, కార్యాలయ పర్యవేక్షకులు ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌డీ సాధించిన పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్‌కు ఘన సన్మానం



తానూర్, సెప్టెంబర్ 17(ప్రజా కలం): ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వృక్ష శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ పి. కమలాకర్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి, పీ.హెచ్.డీ సాధించిన తానూ ర్ మండలంలోని జొలా(కే)గ్రామ నివాసి, దేగాం పంచాయతీ కార్యదర్శి పవార్ విజయ్ కుమార్‌ను నలంద ఫౌండేషన్ ఘనంగా సత్కరించింది,హైదరాబాద్‌లోని ఓయూ 85వ స్నాకోత్సవంలో తెలంగాణ గవర్నర్, భారత్ బయోటెక్ అధినేత డాక్టర్. కృష్ణ.ఎం. ఎల్ల చేతుల మీదుగా విజయ్ కుమార్ డాక్టరేట్ అందుకున్నారు, ఈ సందర్భంగా నలంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు కపిల్ వాగ్మారే శాలువా, జ్ఞాపికతో ఆయనను అభినందించారు,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివాజీ, సిద్దోదన్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తానూర్ మండలంలో వైభవంగా తెలంగాణ విమోచన దినోత్సవం, మోదీ జన్మదిన వేడుకలు

తానూర్, సెప్టెంబర్ 17(ప్రజా కలం): మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండా ఆవిష్కరణ



కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా గ్రామాల వీధుల్లో దేశభక్తి వాతావరణం అలముకుంది, అలాగే ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బోరిగాం బాలాజీ గుట్టపై గ్రామ అధ్యక్షుడు పల్లె విఠల్ ఆధ్వర్యంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం బోసి వినాయక మండపంలో కూడా ప్రత్యేక పూజలు చేపట్టారు,ఈ వేడుకల్లో మండల బీజేపీ అధ్యక్షుడు పుండ్ర లక్ష్మణ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బాయ్ నర్సింహులు, మాజీ సర్పంచ్ సింగన్ గావ్ మారుతి, సర్పంచ్ సుధాకర్,నాయకులు నాగన్న,శివకుమార్‌తదితరులు, పాల్గొన్నారు.

ప్రోటోకాల్‌కు పాతర

– కుబీర్ మండల సర్వసభ్య సమావేశంలో భర్తలు, కొడుకుల హల్‌చల్!



నిర్మల్, సెప్టెంబర్ (ప్రజా కలం జిల్లా ప్రతినిధి): కుబీర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం తీవ్ర గందరగోళం, ప్రజాప్రతినిధుల ఆగ్రహ జ్వాలల నడుమ సాగింది,మండల ప్రత్యేక అధికారి (హౌసింగ్ పీడీ) శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన, ఇన్చార్జి ఎంపీడీవో భూమారావు సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో అధికారుల బాధ్యతారాహిత్యం, ప్రోటోకాల్ ఉల్లంఘనలు స్పష్టంగా బయటపడ్డాయి.

అధికారిక వేదికపై అక్రమ ప్రాతినిధ్యం:

ఎన్నుకోబడిన మహిళా సర్పంచులు హాజరుకావాల్సిన ఈ ప్రాధాన్యత కలిగిన సమావేశంలో, వారి స్థానంలో భర్తలు, కొడుకులు వచ్చి ఆధిపత్యం చెలాయించడం కలకలం రేపింది. ప్రజాస్వామ్య బద్ధంగా జరిగిన సమావేశంలో నిబంధనలను తుంగలో తొక్కి, మహిళా ప్రజాప్రతినిధుల బదులు వారి కుటుంబ సభ్యులు హల్‌చల్ చేస్తున్నా అధికారులు కనీస చర్యలు తీసుకోకపోవడంపై పలువురు నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు,ఎంపీడీవో కంటిముందే ఈ అన్యాయం జరుగుతున్నా మౌనం వహించడమేంటని నిలదీశారు,

అరకొర నివేదికలు.. తేలిన లొసుగులు:

సమావేశంలో పలు శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించినప్పటికీ, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజాప్రతినిధులు నిలదీశారు. ప్రోటోకాల్ నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టి సమావేశాన్ని మమ అనిపించేందుకు చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పలువురు సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారుల తీరు మారకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

– విశ్వకర్మ చిత్రపటానికి మహిళల ప్రత్యేక పూజలు..– పాల్గొన్న విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు



తల్లాడ: సెప్టెంబర్ 17 ప్రజా కలం న్యూస్ స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలను తల్లాడ మండల కేంద్రం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నందు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహచారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ కృష్ణ నేతృత్వంలో ఈ ఉత్సవాలు వైభవంగా జరిగాయి.కార్యక్రమంలో భాగంగా సృష్టికర్త, ఆదిదేవుడైన శ్రీ విశ్వకర్మ స్వామి చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సంఘానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తితో పూజలు చేశారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. సమాజ ప్రగతికి, నిర్మాణ రంగానికి విశ్వకర్మల నైపుణ్యం, శ్రమ ఎంతో కీలకమైనవని కొనియాడారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని సంఘ సభ్యులందరూ కలిసికట్టుగా ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు.ఈ వేడుకల్లో గంటల వెంకటాచారి,శ్రీనివాస రావు,ఇందుజు రవి, కొక్కొండ సత్యం,బండారు భాస్కరాచారి, తాటికొండ సత్యనారాయణ, వెంగళం ప్రసాద్,కొక్కొండ నరసింహ చారి,మోదేపల్లి శ్యామ్,రామకృష్ణ విశ్వబ్రాహ్మణ సంఘం సోదర, సోదరీమణులు, పెద్దలు మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జెండా ఆవిష్కరణ



నిర్మల్ సెప్టెంబర్ 17 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)కుబీర్ మండలంలోని పార్టీ(బి) గ్రామంలో గురువారం విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా వారి ఆరాధ్య దైవం విశ్వ కర్మ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి పూజించి జండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లింబాద్రి మాట్లాడుతూ ప్రభుత్వం విశ్వ కర్మ బ్రాహ్మణులందరికీ ప్రభుత్వం అన్ని సదుపాయాలు అందించి రాయికి తో కూడిన రుణాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ అధ్యక్షులు మండాజి లింబాద్రి తో పాటు గ్రామ సర్పంచ్ మడి ప్రవీణ్, మాజీ జెడ్పిటిసి వాన్కరే మోహన్, మాజీ సర్పంచులు కండెల రాజన్న, తూము రాజేశ్వర్, మల్లన్న, చంద్రశేఖర్ మాజీ ఎంపిటిసి కానోబ,విశ్వకర్మ మండల అధ్యక్షుడు కట్టాల లక్ష్మణ్, మాజీ విశ్వకర్మ మండల అధ్యక్షుడు గాంధారి సాయినాథ్, సంఘం గ్రామ మాజీ అధ్యక్షులు బ్రహ్మ దాస్ గ్రామ పంచాయతీ సభ్యులు, విశ్వకర్మ కార్యదర్శిలు సంఘ సభ్యులు చంద్రకాంత్,నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాలను పరిశీలించిన సీఐ, ఎస్సై

– మద్దెలబండ, ఎల్కూర్ గ్రామాల్లో మండపాల నిర్వాహకులతో మాట్లాడిన అధికారులు

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా కలం):

వినాయక నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో గద్వాల సీఐ, మల్దకల్ ఎస్సై కొండ శ్రీహరి గురువారం మద్దెలబండ, ఎల్కూర్ గ్రామాల్లోని గణేష్ మండపాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు, గ్రామ ప్రజలతో అధికారులు మాట్లాడి ఉత్సవాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై వివరాలు



తెలుసుకున్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని సూచించారు. మండపాల వద్ద భద్రతా చర్యలు, రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వాహకులకు సూచనలు చేశారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించేందుకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కూర్ సర్పంచ్ పి వినోద్ కుమార్, మద్దెల బండ కొత్తింటి నారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్.సి, ఎస్ టి సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి

– రాష్ట్ర ఎస్ సి ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
– ఎస్.ఎస్.టి సబ్‌ప్లాన్ నిధులను నిర్దేశిత ప్రయోజనాలకే వినియోగించాలి
– రోస్టర్, రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి



మహబూబ్ నగర్

ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 17:

భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎన్.సి.,ఎన్.టి సబ్‌ప్లాన్ నిధుల వినియోగం, ఉద్యోగుల పదోన్నతులు, నియామకాల్లో రోస్టర్ పాయింట్ల అమలు, రిజర్వేషన్లు తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్,కొంకటి లక్ష్మీనారాయణ లతో కలిసి జిల్లా అధికారులతో ఎస్.సి, ఎన్.టి.లకు సంబంధించిన వివిధ అంశాలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, ముఖ్యంగా ఎస్.సి.ఎస్.టి సబ్‌ప్లాన్‌కు సంబంధించిన నిధులను నిబంధనల ప్రకారం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సబ్‌ప్లాన్ నిధులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర అవసరాలకు మళ్లించకుండా వారి ఆవాస ప్రాంతాలలోనేఆయా సామాజిక వర్గాల సంక్షేమం, అభివృద్ధికే వినియోగించాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ శాఖల్లో (పరిపాలన విభాగంలో), ఇంజినీరింగ్ అనుమతులు తదితర ప్రక్రియల్లో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పనుల అమలులో లోపాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు చోటు చేసుకుంటే ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు ఇంజనీరింగ్ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఆర్‌అండ్‌బీ, ఇంజినీరింగ్, పంచాయతీరాజ్, ఇరిగేషన్ తదితర శాఖల పనులను నిర్దేశిత ప్రమాణాలు, నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు సానుకూలంగా, మానవతా దృక్పథంతో స్పందించాలని కోరారు. ప్రజా సంక్షేమం, ప్రజా సేవకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అధికారులు పనిచేయాలని అన్నారు. తరతరాలుగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పేద వర్గాల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి, న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.

సంక్షేమ మౌలిక వసతులకు ప్రాధాన్యత

ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి సంబంధించిన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని చైర్మన్ సూచించారు. అవసరమైన చోట అంగన్‌వాడీ భవనాలు, భవనాలు, మౌలిక వసతుల పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు.వి.బి.జి రామ్ కింద చేపట్టే పనుల్లో గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ కనెక్షన్, ఫ్యాన్లు, లైట్లు వంటి సౌకర్యాలు ఉండేలా చూడాలని ఆదేశించారు. రోస్టర్ పాయింట్లు, రిజర్వేషన్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చేరేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

సివిల్ రైట్స్ డే సమావేశాలకు అధికారులు హాజరుకావాలి

ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్న ఎస్.సి.,ఎస్. టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సమావేశాలనుసమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు జిల్లా కలెక్టర్, ఎస్పీలను కమిషన్ చైర్మన్ అభినందించారు. అయితే సివిల్ రైట్స్ డే సమావేశాల్లో సంబంధిత అధికారులు తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సివిల్ రైట్స్ డే సమావేశాలకు తహసీల్దార్లు, పోలీస్ శాఖ నుంచి సంబంధిత ఎస్ఐలు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా స్థాయిలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్, ఎస్పీలను కోరారు. సంబంధిత అధికారులు గైర్హాజరై వారి స్థానంలో కింది స్థాయి సిబ్బందిని పంపితే సమావేశాల ఉద్దేశం నెరవేరదని అన్నారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను కేవలం ఎస్సీ కాలనీలు, తండాలు లేదా ఒక వర్గానికే పరిమితం చేయకుండా గ్రామంలోని అందరికీ అందుబాటులో ఉండే ప్రదేశాల్లో నిర్వహించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీల హక్కులు, చట్టపరమైన రక్షణ, సామాజిక గౌరవం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

ఎస్సీ, ఎస్టీల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు అవగాహన కల్పించాలని కోరారు.విదేశీ విద్యా పథకం, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, అంతర్‌కుల వివాహ ప్రోత్సాహకం, భూమి కొనుగోలు పథకం తదితర పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. మూఢనమ్మకాలను విడనాడి విద్య, ప్రభుత్వ పథకాల ద్వారా అభివృద్ధి సాధించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.

రోస్టర్ విధానం తప్పనిసరిగా అమలు చేయాలి

ప్రతి ప్రభుత్వ శాఖలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించిన రోస్టర్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించి, రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని చైర్మన్ సూచించారు. నియామకాలు, పదోన్నతులు తదితర అంశాల్లో రిజర్వేషన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో బ్యాక్‌లాగ్ ఖాళీలు ఉన్నట్లయితే వాటికి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి నియామకాలు చేపట్టాలని ఆదేశించారు.పేద ఎస్సీల భూములకు మౌలిక వసతులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి అనుసూచిత్ అభ్యుదయ యోజన పథకం కింద పేద ఎస్సీ వర్గాలకు కేటాయించిన రెండు ఎకరాల వరకు ఉన్న భూమి కొనుగోలు పథకం కింద కొనుగోలు చేసిన భూములకు బోర్‌వెల్స్, పంపుసెట్లు, విద్యుత్ కనెక్షన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ఎం.పి.డి.ఓ ల ద్వారా ఎస్.సి.కార్పొరేషన్ ఈ.డి.కి వెంటనే పంపించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసులకు సంబంధించిన పరిహారం, అంతర్‌కుల వివాహ ప్రోత్సాహకం, విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ తదితర పథకాలకు జిల్లాలో అవసరమైన నిధులు, పెండింగ్ అంశాల వివరాలను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని రిపోర్ట్ పంపించాలని సూచించారుసెప్టెంబర్ 22న ముఖ్యమంత్రితో జరిగే రాష్ట్ర స్థాయి సమావేశంలో ఈ అంశాలను ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

ఫిర్యాదుదారులతో గౌరవంగా వ్యవహరించాలి

ఎస్సీ, ఎస్టీల సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా మానవతా దృక్పథంతో పరిష్కరించాలని చైర్మన్ కోరారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదు చేసేందుకు వచ్చే ప్రజలతో మర్యాదగా, గౌరవంగా వ్యవహరించాలని ఎస్పీని కోరారు. ఫిర్యాదు దారులను కూర్చోబెట్టి వారి సమస్యలను ఓపికగా తెలుసుకుని, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటే బాధితుల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ అధికారులు విధులు నిర్వహించాలని సూచించారు.

శాఖల వారీగా సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష

సమావేశంలో ముందుగా వివిధ శాఖల జిల్లా అధికారులు ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను కమిషన్ సభ్యులకు వివరించారు.జిల్లా పోలీస్ శాఖ పరిధిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన 22 కేసులు నమోదయ్యాయని అధికారులు తెలిపారు. వాటిని వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల అడ్మిషన్లు, వారికి కల్పిస్తున్న వసతుల వివరాలను అధికారులు తెలిపారు.జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్యలక్ష్మి పథకం, పోక్సో బాధితులకు అందిస్తున్న సహాయ సహకారాలు, వికలాంగులకు అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి సంబంధిత అధికారి వివరించారు. జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి, ముఖ్య ప్రణాళిక అధికారి తమ శాఖల్లో ఎస్సీ, ఎస్టీలకు అమలు చేస్తున్న పథకాలు, వాటి పురోగతిని కమిషన్ సభ్యులకు వివరించారు.మెప్మా, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్, వివిధ మున్సిపాలిటీల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన కార్మికులకు అమలు చేస్తున్న బీమా సదుపాయాల గురించి చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కార్మికులకు వేతనాలను సకాలంలో చెల్లించాలని ఆదేశించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వి.బి.జి. రామ్‌జీ పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు అందించిన జాబ్ కార్డులు, వారికి కల్పించిన పని దినాలకు సంబంధించిన వివరాలను అధికారులు వివరించారు.

విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 17:

జిల్లా బి . సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ బంగ్లా సమీపంలోని విశ్వకర్మ దేవాలయంలో నిర్వహించిన భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొన్నారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విశ్వకర్మ చేతివృత్తులు, కళలు, శిల్పకళ, వాస్తుకళ, నైపుణ్యాలకు ఆద్యుడని అన్నారు. తరతరాలుగా తమ వృత్తి నైపుణ్యాలను కొనసాగిస్తూ సమాజానికి సేవలందిస్తున్న చేతివృత్తిదారులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.యువత సంప్రదాయ వృత్తుల్లోని నైపుణ్యాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. చేతివృత్తిదారుల సంక్షేమం, వృత్తుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో మేయర్ జి. మమత, జిల్లా బి.సి సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి విష్ణునందన్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గువ్వల రామిరెడ్డి మృతి

తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ కన్నుమూత
సంతాపం తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు



తల్లాడ సెప్టెంబర్ 17, ప్రజా కలం న్యూస్

మాజీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గువ్వల రామిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. గువ్వల రామిరెడ్డి మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఆయన మృతి పార్టీకి, కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు తీరని లోటని పేర్కొంటూ, రామిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గువ్వల రామిరెడ్డి పార్థివ దేహం రేపు అనగా శుక్రవారం ఉదయం 9 గంటలకు తల్లాడలో గల ఆయన స్వగృహానికి చేరుకోనుంది.అంత్యక్రియలు శుక్రవారం ఉదయం 11 గంటలకు తల్లాడ పట్టణంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన అంత్యక్రియలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు హాజరై తుది నివాళులు అర్పించవలసిందిగా ప్రజలను వారు ఒక ప్రకటనలో కోరారు.

వరసిద్ధి కర్ర వినాయక దర్శనానికి నిర్మల్ కలెక్టర్‌కు ఆహ్వానం



తానూర్, సెప్టెంబర్ 17(ప్రజా కలం): నిర్మల్ జిల్లా తానూర్ మండలం బోసి గ్రామంలో గత 63 ఏళ్లుగా ఘనంగా జరుగుతున్న శ్రీ వరసిద్ధి కర్ర వినాయక ఉత్సవాలకు రావాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం ఆహ్వానించారు, సర్పంచ్, గణేష్ మండలి అధ్యక్షుడు ఉత్తం బాలేరావు కలెక్టర్‌ను కలసి స్వామివారి ప్రత్యేకతను వివరించారు, తెలంగాణ, మహారాష్ట్రల నుంచి వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసులు గంగసాగర –నాగనాథ్, అప్ప మహరాజ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుక
- ప్రత్యేక పూజలు నిర్వహించిన మండల కమిటీ



తల్లాడ సెప్టెంబర్ 17 ప్రజా కలం న్యూస్ : భారత ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోడీ 76వ జన్మదిన వేడుకలు తల్లాడ బిజెపి పార్టీ అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తల్లాడ పట్టణ పరిధిలోని



శివాలయం నందు గౌరవ శ్రీ నరేంద్ర దామోదర్ దాస్ మోడీ గారి పేరు మీద అర్చన కార్యక్రమం నిర్వహించి నరేంద్ర మోడీ ప్రధానిగా ఎన్నో సేవలు భారత ప్రజలకు అందించాలని పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ పరిధిలోని పలు గణేష్ మండపాల వద్ద పూజా కార్యక్రమంలో నిర్వహించి గణనాథుడు ఆశీస్సులు నరేంద్ర మోడీకి ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చల్ల నాగులు, ప్రధాన కార్యదర్శి లు రాయల రమేష్, పెరిక కిరణ్, మండల ఉపాధ్యక్షురాలు వేము రజిత, జిల్లా కౌన్సిల్ మెంబర్ శారద, మాజీ కిషన్ మోర్చా అధ్యక్షులు రామారావు, ఉపాధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాలకు జియో ట్యాగింగ్

సీసీ కెమెరాల నిఘాలో నవరాత్రి ఉత్సవాలు



నిజామాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజాకలం ప్రతినిధి): నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ తెలిపారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో మొత్తం 5,681 గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయగా, ప్రతి మండపాన్ని జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేసినట్లు పేర్కొన్నారు. నిజామాబాద్ డివిజన్‌లో 2,545, ఆర్మూర్‌లో 1,959, బోధన్‌లో 1,177 విగ్రహాలు ఉన్నాయని తెలిపారు. మండపాల వద్ద 24 గంటల పాటు బ్లూకోర్ట్స్, పెట్రోకార్ సిబ్బందితో నిఘా కొనసాగుతోందన్నారు. గణేష్ నిమజ్జన రూట్లలో సుమారు 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశామని వెల్లడించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు.

పాలెంలో ప్రజా పాలన దినోత్సవం

- ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ
- ZPHS ప్రధానోపాధ్యాయుడికి సన్మానం



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 17: మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రథమ పౌరురాలు, సర్పంచ్ రాధా రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు మరియు విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖాధికారి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలరావును గురువారం గ్రామ ప్రజాప్రతినిధులు, వీడీసీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పాఠశాల విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించి, మండలంలోనే మన బడిని ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు, పాలకమండలి కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.

డిజిటల్ విద్య వైపు సుంకెట్ జెడ్పీహెచ్ఎస్..

ఫౌండేషన్ అండతో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 17:

నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని సుంకెట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) విద్యార్థుల డిజిటల్ విద్యాభ్యాసానికి హైదరాబాద్‌కు చెందిన కృష్ణకుమారి ఫౌండేషన్ అండగా నిలిచింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ది సంతోష్ కుమార్ చూపిన ప్రత్యేక ఆసక్తి, చొరవతో పాఠశాలకు 2 డెస్క్‌టాప్ కంప్యూటర్లు, 2 ల్యాప్‌టాప్‌లను ఫౌండేషన్ ప్రతినిధులు విరాళంగా అందించారు. పాఠశాలలో కంప్యూటర్ విద్యను మరింత అభివృద్ధి చేయడంతో పాటు, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు డిజిటల్ అభ్యసనాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. వీటితో పాఠశాల కంప్యూటర్ ల్యాబ్ మరింత ఆధునికంగా మారి, విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రధానోపాధ్యాయులు పెద్ది సంతోష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యారంగానికి కృష్ణకుమారి ఫౌండేషన్ అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొంటూ, పాఠశాల తరఫున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

కమ్మర్‌పల్లిలో వైభవంగా గురుపూజోత్సవం..
లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సత్కారం



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 17:

కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్ పల్లి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఆంద్రయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్ పల్లి అధ్యక్షుడు తెడ్డు రమేష్ మాట్లాడుతూ, ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించే అవకాశం లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. “ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు బోధించే వ్యక్తి కాదు.. విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దే శిల్పి, సమాజానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి” అని పేర్కొన్నారు.

తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే, ఉపాధ్యాయులు వారి భవిష్యత్తుకు రూపం ఇస్తారని అన్నారు. డాక్టర్లు, ఇంజనీర్లు, న్యాయవాదులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధుల విజయాల వెనుక ఉపాధ్యాయుల కృషి ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం మాత్రమే కాదని, అది బాధ్యత, సేవ, మహోన్నతమైన యజ్ఞమని పేర్కొన్నారు. అనంతరం ఇటీవలే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన కనక గంగాధర్, బషీరాబాద్ పీజీహెచ్ఎంతో పాటు, స్కూల్ అసిస్టెంట్ విభాగంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కె. రాజన్న (పీజీహెచ్ఎం, ఉప్లూర్), రంగాచారి (తెలుగు,స్లానూ ఉప్లూర్), మమత (హిందీ, చౌటుపల్లి), నరేష్ (ఆంగ్లం, కొంసముందర్), కృష్ణకుమార్ (గణితం, హాస కొత్తూర్), శ్రీనివాస్ (భౌతిక శాస్త్రం, బషీరాబాద్), శ్రీలత (జీవ శాస్త్రం, KGBV కమ్మర్ పల్లి), రమేష్ (సాంఘిక శాస్త్రం, చౌటుపల్లి), నాగభూషణం గ్రాణ, కమ్మర్ పల్లి)లను, అలాగే సెకండరీ గ్రేడ్ టీచర్ విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మాసం శ్రీనివాస్ గౌడ్ (ఉప్లూర్), సుజాత (కమ్మర్ పల్లి), మారుతి (చౌటుపల్లి), నాగమణి (కొంసముందర్), మానస (అమీర్‌నగర్)లను ముఖ్య అతిథి మండల విద్యాధికారి ఆంద్రయ్య,లయన్స్ క్లబ్ సభ్యుల చేతుల మీద పూలమాలలు, శాలువాలు, మెమెంటోలు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి హైమద్, కోశాధికారి సుంకరి విజయ్, డిస్ట్రిక్ట్ చైర్మన్ లుక్కా గంగాధర్, ఉపాధ్యక్షుడు సున్నం మోహన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ చింత ప్రదీప్, కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, బద్దం రాజశేఖర్, పవన్, రవీందర్, నర్సయ్య, కమ్మర్ పల్లి హెచ్ఎం సాయన్న, వివిధ ఉపాధ్యాయ సంఘాల మండల అధ్యక్షులు, ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే అందరూ ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

– జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్

నిర్మల్ సెప్టెంబర్ 17 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

విద్యార్థి దశ నుంచే అందరూ ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ అన్నారు. గురువారం బైంసా పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకింగ్ అంశాలపై అవగాహన కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్డీఎం మాట్లాడుతూ, విద్యార్థులంతా చిన్ననాటి నుంచి బ్యాంకింగ్ అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒకరు ఆర్థిక అక్షరాస్యతను కలిగి ఉండి, పొదుపును పాటించాలని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో ఎన్నో సైబర్ మోసాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు వీటిపై అవగాహన కలిగి ఉండి సైబర్ మోసాలకు గురికాకుండా ఉండాలన్నారు. విద్యార్థులు తమ తమ ఇళ్లలో సైబర్ మోసాల గురించి తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ప్రతి ఒకరు బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధి కర్ర వినాయకుని సన్నిధిలో మురిపించిన వాసవి విద్యార్థుల నృత్యాలు!



తానూర్, సెప్టెంబర్ 17(ప్రజా కలం):మండలంలోని బోసి గ్రామ శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుని సన్నిధి భక్తిపారవశ్యంతో పులకించిపోయింది, వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో తానూర్ వాసవి పాఠశాల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి, పాఠశాల విద్యార్థులు ఆలపించిన భక్తిగీతాలు, వేసిన క్లాసికల్, జానపద నృత్య రూపకాలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి, చిన్నారులు తమ అద్భుతమైన అభినయంతో, కన్నులపండువగా చేసిన సాంస్కృతిక విన్యాసాలు భక్తుల నీరాజనాలు అందుకున్నాయి,ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు విద్యార్థుల ప్రతిభను, ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన వాసవి పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్, డైరెక్టర్ నర్సయ్యలతో పాటు ఉపాధ్యాయులను ఆలయ కమిటీ సభ్యులు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు.

బుద్ధుని బోధనలతోనే సమాజంలో శాంతి, సమానత్వం
– బిద్రెల్లిలో వర్షావాస సభ



తానూర్, సెప్టెంబర్ 17(ప్రజా కలం): బుద్ధుడు బోధించిన శాంతి, కరుణ, అహింస, మానవతా విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని భారతీయ బౌద్ధ మహాసభ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌బాబు వాగ్మారే పిలుపునిచ్చారు, బాసర మండలం బిద్రెల్లిలోని జేతవన బుద్ధ విహార్‌లో నిర్వహించిన వర్షావాస కార్యక్రమంలో ఆయన మాట్లాడారు,ఈ సందర్భంగా భయ్యాసాహెబ్ అంబేద్కర్ స్మృతిదినం, అనాగరిక ధమ్మపాల్, రామస్వామి పెరియార్ జయంతిలను పురస్కరించుకుని వారి సేవలను స్మరించుకున్నారు, వివక్ష లేని సమాజ స్థాపనకు బుద్ధుని మార్గమే శరణ్యమని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బౌద్ధ మహాసభ నాయకులు భీమ్ రావు, ఆబారావు, నారాయణరావు, లక్ష్మణ్, భోగాజీ, సమతా సైనిక దళం సభ్యులు, బౌద్ధ ఉపాసకులు పాల్గొన్నారు.

గిరిజన తండాల్లో ఘనంగా కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం.

పాలేరు సెప్టెంబర్ 17(ప్రజాకలం న్యూస్)

కూసుమంచి పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు కూసుమంచి మండలంలోని గిరిజన తండాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి గురువారం ఘనంగా క్షీరాభిషేకం నిర్వహించారు. రాజుపేట, గంగబండ తండా, గురువాయిగూడెం, గోరిల్లపాడు తండా, లింగారంతండా, కోక్య తండా, లోక్య తండా తదితర గిరిజన గ్రామపంచాయతీల్లో కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం, గిరిజన రిజర్వేషన్ల పెంపు, గిరిజన భవన్ ఏర్పాటు వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. పాలేరు నియోజకవర్గంలో గిరిజనుల సంక్షేమానికి కందాళ ఉపేందర్‌రెడ్డి కృషి చేశారని పేర్కొన్నారు.

కార్యక్రమాల్లో బీఆర్ఎస్ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామశాఖ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, కందాళ అభిమానులు పాల్గొన్నారు.



మట్టి గణపతులనే పూజించాలి: నిజామాబాద్ సీపీ పి.సాయి చైతన్య

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 17:

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ) విగ్రహాలకు దూరంగా ఉంటూ, మట్టి గణపతులనే ప్రతిష్టించి పూజించాలని నిజామాబాద్ జిల్లా పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్ పిలుపునిచ్చారు. గురువారం రాత్రి ఆయన కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బషీరాబాద్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక మండపాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం గ్రామ ప్రజలు, యువతను ఉద్దేశించి సీపీ మాట్లాడారు. పీఓపీ విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల వాటికి వాడే రసాయనాలు, రంగులు జలాశయాల నీటిలో కలుస్తాయని, ఆ కలుషిత నీటితో పండించిన పంటలను తినడం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు వస్తాయని హెచ్చరించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా శబ్ద కాలుష్యాన్ని అరికట్టేందుకు డిజేల వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలన్నారు. నిమజ్జనం సమయాల్లో చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని సూచించారు.పిల్లలకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని, యువత గంజాయి, ఇతర మాదకద్రవ్యాల (డ్రగ్స్) బారిన పడకుండా దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ డ్రైవింగ్‌కు దూరంగా ఉంటూ, రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్మూరు ఏసీపీ జే. వెంకటేశ్వర రెడ్డి, భీమ్‌గల్ సీఐ పొన్నం సత్యనారాయణ, కమ్మర్‌పల్లి ఎస్సై సిహెచ్ సతీష్, బషీరాబాద్ గ్రామ సర్పంచ్ జమున, వీడీసీ అధ్యక్షులు పృథ్వీరాజ్, వీడీసీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

జానకంపేటలో డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలనఈనెల 30 లోపు పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

: మండల వ్యవసాయ అధికారి బి.రాజు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)సెప్టెంబర్ 17:

నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలంలోని జానకంపేట గ్రామంలో క్షేత్రస్థాయిలో వాలంటీర్ల ఆధ్వర్యంలో జరుగుతున్న పంటల ఆన్లైన్ నమోదు (డిజిటల్ క్రాప్ సర్వే) కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి బి.రాజు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ వానాకాలం సీజన్‌లో మండలంలోని రైతులందరూ తాము సాగు చేసిన పంటల వివరాలను సర్వే నంబర్ల వారీగా ఖచ్చితంగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని కోరారు.



డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా ఆన్లైన్లో నమోదైన పంటలను మాత్రమే కొనుగోలు కేంద్రాలలో విక్రయించడానికి అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కావున ప్రతి రైతు తాము వేసిన పంట వివరాలను క్షేత్రస్థాయిలో నమోదు చేయించుకోవాలన్నారు. ఈనెల 30వ తేదీ లోపు రైతులందరూ తమ పరిధిలోని గ్రామాల వాలంటీర్ల ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శుభస్య, జానకంపేట సర్పంచ్ కొలిప్యాక సంతోష్ రెడ్డి, డీసీఎస్ వాలంటీర్ ప్రవీణ్, మరియు గ్రామానికి చెందిన రైతులు కొలిప్యాక శోభన్ రెడ్డి, రాజేందర్, క్యాతం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాల్లో ఆదిత్యరెడ్డి సందడి..

- మూడో రోజు పలు మండపాల్లో పూజలు..

- అన్నదానంలో భక్తులకు అన్నప్రసాదం వడ్డించిన ఆదిత్యరెడ్డి..


పటాన్‌చెరు, సెప్టెంబర్ 17 (ప్రజా కలం) ప్రతినిధి

వినాయక చవితి ఉత్సవాలు పటాన్‌చెరు పట్టణంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు తెలంగాణ యూత్ ప్రొటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి పట్టణ పరిధిలోని పలు వినాయ క మండపాలను సంద ర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైతన్యనగర్, సీతారాంపురం కాలనీ, నర్రబస్తీ,నాయికోటి బస్తీల్లో ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించి గణనాథుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు,భక్తులతో ఆదిత్యరెడ్డి మాట్లాడి ఉత్సవాల నిర్వహణ,భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పలు ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు.వినాయక చవితి పర్వదినం ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు,శాంతి, సౌభాగ్యాలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.వినాయక మండపాల వద్దకు ఆదిత్యరెడ్డి రావడంతో నిర్వాహకులు, భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.తమ ఆహ్వానాన్ని మన్నించి ఉత్సవాల్లో పాల్గొన్నందుకు మండపాల నిర్వాహకులు ఆదిత్యరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు..



సెప్టెంబర్ 17ను జాతీయ కార్మిక దినోత్సవంగా ప్రకటించాలి

- బీఎంఎస్ నాయకులు డిమాండ్



మెదక్, సెప్టెంబర్ 17 (ప్రజాకలం ప్రతినిధి) మెదక్ జిల్లా మెదక్ పట్టణం లోని భవన నిర్మాణ కార్మికుల భవనం దగ్గర గురువారం బీఎంఎస్ ఆధ్వర్యంలో జాతీయ కార్మిక దినోత్సవం, విశ్వకర్మ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎంఎస్ జిల్లా అధ్యక్షులు వడ్ల నర్సింలు, జిల్లా కార్యదర్శి కుల్లా నర్సింహులు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో కార్మికులు, శ్రమజీవులు, చేతివృత్తి దారులు, విశ్వకర్మలు పోషిస్తున్న పాత్రను సమాజం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.దేశంలో రహదారులు, భవనాలు, పరిశ్రమలు, వంతెనలు, ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణం వెనుక వేలాది మంది కార్మికుల శ్రమ, చెమట, నైపుణ్యం ఉన్నాయని పేర్కొన్నారు. కార్మికుడి శ్రమను గౌరవించకుండా దేశ ప్రగతి గురించి మాట్లాడటం అసంపూ ర్ణమన్నారు. సెప్టెంబర్ 17ను జాతీయ కార్మిక దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. దేశ నిర్మాణం లో నిరంతరం శ్రమిస్తున్న కోట్లాది మంది కార్మికుల సేవలకు ప్రత్యేక జాతీయ గుర్తింపు అవసరమ న్నారు. కార్మిక దినోత్సవం కేవలం ఒకరోజు కార్యక్రమానికే పరిమితం కాకుండా ఏడాది పొడవునా కార్మికులకు భద్రత, సంక్షేమం, గౌరవం కల్పించే విధానాలు అమలు కావాలని కోరారు. కార్మికుడికి ఉద్యోగం, సరైన వేతనం, ప్రమాద బీమా, పెన్షన్ వంటి సామాజిక భద్రతతో పాటు పిల్లలకు విద్య, కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సంస్థాగత పోరాటంతో పాటు చట్టబద్ధమైన సంక్షేమ వ్యవస్థలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, సామాజిక భద్రతా పథకాల సమర్థవంతమైన అమలు అవసరమని తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా సంప్రదాయ చేతివృత్తుల ప్రాధాన్యతను వారు వివరించారు. వడ్రంగులు, కమ్మర్లు, శిల్పులు, స్వర్ణకారులు తదితర చేతివృత్తిదారులు తరతరాలుగా తమ నైపుణ్యాన్ని సమాజానికి అందిస్తున్నారని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో సంప్రదాయ వృత్తులు అంతరించిపోకుండా నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు, ఆర్థిక ప్రోత్సాహం కల్పించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్న ప్పటికీ వారి సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేదన్నారు. కార్మిక సంక్షేమ బోర్డుల ద్వారా అందాల్సిన ప్రయోజనాలు అర్హులైన ప్రతి కార్మికుడికి పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకోవాలని, నవోదు ప్రక్రియను సులభతరం చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల్లో మరణించిన లేదా గాయపడిన కార్మికుల కుటుంబాలకు సకాలంలో ఆర్థిక సహాయం అందించాలని కోరారు. సెప్టెంబర్ 17ను జాతీయ కార్మిక దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించి, విశ్వకర్మలు, దేశంలోని అన్ని రంగాల శ్రమజీవులను గౌరవించేలా జాతీయస్థాయి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని బీఎంఎస్ నాయకులు కోరా రు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులతో పాటు ఐఎంఎల్ డిపో కార్మికులు ఈశ్వర్, సంజీవులు, దుర్గేష్, ఈశ్వర్ గౌడ్, మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, రామ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు కదలిక..సమస్యకు పరిష్కారం

- సృజన లక్ష్మీనగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం..




పటాన్‌చేరు, సెప్టెంబర్ 17 (ప్రజా కలం) ప్రతినిధి

బీరంగూడ డివిజన్ సృజన లక్ష్మీనగర్‌లో చాలాకాలంగా నెలకొన్న రహదారి సమస్యకు పరిష్కారం లభించింది. కాలనీవాసుల విజ్ఞప్తిపై స్పందించిన అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి చొరవతో సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. కాలనీలో రహదారి సౌకర్యం లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను శశిధర్ రెడ్డి పరిశీలించారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ సూచనల మేరకు సంబంధిత అధికారులతో చర్చించి రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు. ప్రారంభమైన సీసీ రోడ్డు పనులను శశిధర్ రెడ్డి పరిశీలించారు. కాలనీ సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ శశిధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని శశిధర్ రెడ్డి తెలిపారు..

భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు

ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి: ఏసీపీ నర్సింహులు



గజ్వేల్: 17 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో శ్రీ చాడ నందబాలశర్మ ఆధ్వర్యంలో టీమ్ వాయునందన్ యూత్ నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గజ్వేల్ పట్టణ ఏసీపీ నర్సింహులు, గజ్వేల్ సీఐ రవికుమార్, ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ,ట్రాఫిక్ ఎస్ఐ జగదీష్ హాజరై గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా టీమ్ వాయునందన్ యూత్ సభ్యులు పోలీసు అధికారులను శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తిశ్రద్ధలతో అందంగా గణపతి మండపాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఏసీపీ నర్సింహులు అభినందించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తూ భద్రతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్యాణ్‌కార్ నర్సింగరావు, కౌన్సిలర్లు అత్తెల్లి శ్రీనివాస్,కోట బాబు, నాయకులు గుంటుకు శ్రీనివాస్,మన్నె వెంకట్,కప్ప పోచయ్య,మామిడి శంకర్,ఎర్రవాడ బాలకృష్ణ,తాళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రావిరాలలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

- దేశభక్తితో హోరెత్తిన రావిరాల గ్రామం

సర్దార్ పటేల్ సంఘం అధ్యక్షుడు, యువ నాయకుడు పులియోజు వెంకటాచారి

మహేశ్వరం , సెప్టెంబర్ 17,(ప్రజా కలం)

తెలంగాణ చరిత్రలో మరపురాని రోజైన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని రావిరాల గ్రామంలో వేడుకలు అత్యంత వైభవంగా, దేశభక్తి శోభితంగా జరిగాయి. సర్దార్ పటేల్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు సంఘం అధ్యక్షుడు, యువ నాయకుడు పులియోజు వెంకటాచారి అధ్యక్షత వహించారు. ముందుగా పులియోజు వెంకటాచారి జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించి, జాతీయ గీతాలాపనతో వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా పులియోజు వెంకటాచారి గారు మాట్లాడుతూ"1948 సెప్టెంబర్ 17న నిజాం రజాకార్ల నిరంకుశ, నియంత పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించింది. సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి చొరవతో, భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనం అయ్యింది. ఎంతో



మంది అమరవీరుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యం. వారి త్యాగాలను స్మరించుకోవడం, యువతలో జాతీయ భావాన్ని, దేశభక్తిని నింపడం మనందరి బాధ్యత. దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం'' అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్, బోద యాదగిరి రెడ్డి, రాగనవోని మహిందర్‌లి, బీజేపీ జిల్లా నాయకులు తలారి శ్రీనివాస్, లింగం నరసింహ తో పాటు సంఘం సభ్యులు,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ యువజన సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

ప్రజాస్వామ్య విలువలు, దేశ సమైక్యతను కాపాడాలి

తహసీల్దార్ శ్రీనివాస్ చారి

మెదక్ సెప్టెంబర్ 17(ప్రజాకలం ప్రతినిధి) భారతదేశానికి 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం లభించినప్పటికీ హైదరాబాద్ సంస్థానంలో నిజాం పాలన కొనసాగిందని కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస్ చారి తెలిపారు. ప్రజల ఉద్యమాలు, పోరాటాల ఫలితంగానే 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్



సంస్థానం భారతదేశంలో విలీనమై తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించిందని పేర్కొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కొల్చారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ చారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జెండాకు వందనం చేసి తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. స్వేచ్ఛ, హక్కుల కోసం ప్రజలు సాగించిన ఉద్యమాలు చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని పేర్కొన్నారు. ప్రజల పోరాటాలు, ఉద్యమాలు, కేంద్ర ప్రభుత్వ చర్యల ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని వివరించారు. ఈ చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని శ్రీనివాస్ చారి తెలిపారు. నేటి తరం యువత తెలంగాణ చరిత్ర, స్వాతంత్ర్య పోరాటాలు, ప్రజా ఉద్యమాల గురించి తెలుసుకోవాలని సూచించారు. దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని తహసీల్దార్ ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు కోరారు.

ప్రజా సమస్యలపై ఫోకస్..

సేవల్లో జాప్యం వద్దు..సమస్యల పరిష్కారమే లక్ష్యం..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 17 (ప్రజా కలం) ప్రతినిధి

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పటాన్‌చెరు మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందించడం,సమస్యలను బాధ్యతగా పరిష్కరించడం, ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో చేరేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులు పిలుపునిచ్చారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి యాదగిరి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం యాదగిరి మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శక, బాధ్యతాయుత సేవలు అందించడమే ప్రభుత్వ కార్యాలయాల లక్ష్యమని తెలిపారు.ప్రజల సమస్యలు, విజ్ఞప్తులను నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని సూచించారు.కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు,నాయబ్ తహసీల్దార్ షఫీ, మండల విద్యాధికారి నాగేశ్వరరావు నాయక్, మండల పంచాయతీ అధికారి హరిశంకర్ గౌడ్, ఎస్‌టీఓ రాజారెడ్డి, పర్యవేక్షకుడు వెంకటేష్, సీనియర్ సహాయకుడు అనంతరావు, జూనియర్ సహాయకురాలు రమాదేవి, టైపిస్ట్ హుస్సేన్, సిబ్బంది తాహెర్, వై. నర్సింలు, ఎన్. నర్సింలు తదితరులు పాల్గొన్నారు..



ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని సబితమ్మ ఎందుకు అడ్డుకుంటుందో చెప్పాలి





- ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను విలీనం చేయాలి
- బీరప్పగుడి నుంచి ఫ్యూచర్ సిటీ వరకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజల భారీ ర్యాలీ
- ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంకకు వినతిపత్రం సమర్పణ
- జేఏసీ చైర్మన్ ఒత్తుల రఘుపతి ఆరోపణలు
- మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వట్టెలా మల్లేష్ యాదవ్
- అన్ని గ్రామాల విలీనానికి కృషి చేస్తానన్న కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం, సెప్టెంబర్ 17, (ప్రజా కలం)

ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. మహేశ్వరం మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. బీరప్పగుడి నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం అక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయానికి చేరుకున్న నాయకులు, ప్రజలు కమిషనర్ శశాంకను కలిసి వినతిపత్రం సమర్పించారు. మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తీసుకురావాలని, ఈ ప్రాంత అభివృద్ధికి సంబంధించి ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులను కోరారు.

మహేశ్వరం మండల గ్రామాల విలీనానికి డిమాండ్

ఫ్యూచర్ సిటీ అభివృద్ధి నేపథ్యంలో మహేశ్వరం మండలంలోని గ్రామాలను అందులో విలీనం చేయాలనే డిమాండ్‌తో ఈ ర్యాలీ నిర్వహించారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తమ గ్రామాలను తీసుకురావడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు మెరుగుపడే అవకాశం ఉంటుందని నాయకులు, ప్రజలు పేర్కొన్నారు. ఇప్పటికే ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఒకే అభివృద్ధి పరిధిలోకి తీసుకురావాలని కోరారు. మహేశ్వరం మండలం హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉండటంతో పాటు, భవిష్యత్తులో అభివృద్ధి చెందే ప్రాంతంగా గుర్తింపు పొందుతోందని నాయకులు తెలిపారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగితే ఈ ప్రాంత ప్రజలకు ప్రయోజనం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. గ్రామాల విలీనంతో అభివృద్ధి కార్యక్రమాలను సమగ్రంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా మౌలిక వసతులు మెరుగుపడతాయని వివరించారు.

ఫ్యూచర్ సిటీని అడ్డుకుంటున్నారంటూ ఆరోపణలు

ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారంటూ స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులపై ఆరోపణలు చేశారు. ఫ్యూచర్ సిటీ వల్ల మహేశ్వరం ప్రాంతానికి కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. అభివృద్ధి ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంతంలో మౌలిక వసతులు మెరుగుపడే అవకాశం ఉందని, యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ ఏర్పాటుతో మహేశ్వరం ప్రాంతంలో రహదారులు, రవాణా సౌకర్యాలు, విద్య, వైద్యం, పరిశ్రమలు, ఉపాధి రంగాల్లో అభివృద్ధి జరిగే అవకాశం ఉందని రఘుపతి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాంత ప్రజలకు కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, ప్రజలు అభివృద్ధికి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై రాజకీయ ఆరోపణలు కాకుండా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చర్చ జరగాలని ఆయన కోరారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి సంబంధించి స్థానికంగా నెలకొన్న పరిస్థితులను కూడా ఆయన ప్రస్తావించారు. అభివృద్ధి ప్రాజెక్టులకు ఆటంకాలు కల్పించడం వల్ల ప్రజలకు నష్టం కలిగే అవకాశం ఉందని తెలిపారు. మహేశ్వరం మండలంలోని గ్రామాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఒకప్పుడు ఫార్మాసిటీ ని రద్దు చేయాలని డిమాండ్ చేసిన ఆమె ఇప్పుడు అదే ఫార్మాసిటీ రావాలి , ఫ్యూచర్ సిటీ పోవాలని ప్రజలను మభ్య పెడుతున్నారని, ఆమె గత 20 సంవత్సరాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ మహేశ్వరం ప్రాంతాన్ని హైదరాబాద్ కి దగ్గరగా ఉన్న అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉందని జేఏసీ చైర్మన్ రఘుపతి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వాళ్ళకి చిత్త శుద్ధి ఉంటే ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సహకరించాలని అన్నారు.

స్థానిక సర్పంచ్‌లపై కూడా ఆరోపణలు

ఫ్యూచర్ సిటీని అడ్డుకుంటున్నారంటూ కొందరు స్థానిక సర్పంచ్‌లపై కూడా వివిధ రాజకీయ నాయకులు, ప్రజ సంఘాల నాయకులు కూడా ఆరోపణలు చేశారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని, అభివృద్ధి అవకాశాలను దూరం చేయకుండా చూడాలని కోరారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, రహదారుల అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు వంటి అంశాలు ప్రజలకు ఎంతో ముఖ్యమైనవని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ద్వారా మహేశ్వరం మండలంలోని గ్రామాలకు కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోకి గ్రామాలను విలీనం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.

అన్ని గ్రామాల విలీనానికి కృషి చేస్తా: కేఎల్ఆర్

మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఇటీవల తుక్కుగుడాలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. మహేశ్వరం మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కార్యక్రమాల్లో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలకు అవకాశం కల్పించేలా సంబంధిత అధికారులతో చర్చలు జరిపి మహేశ్వరం మండలంలోని గ్రామాల అభివృద్ధికి అవసరమైన రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, విద్య, వైద్యం, రవాణా వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ నేపథ్యంలోనే గురువారం భారీ ర్యాలీ నిర్వహించి కమిషనర్ శశాంకకు వినతిపత్రం అందజేసినట్లు వివరించారు.

బీరప్పగుడి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ

ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, మహేశ్వరం మండలంలోని గ్రామాల విలీనానికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీ బీరప్పగుడి నుంచి ప్రారంభమైంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం నాయకులు, ప్రజలు అక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయానికి చేరుకున్నారు. ర్యాలీలో మహేశ్వరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని తమ డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోకి అన్ని గ్రామాలను విలీనం చేయాలని, అభివృద్ధి కార్యక్రమాల్లో గ్రామాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రజలకు వివరించారు.

కమిషనర్ శశాంకకు వినతిపత్రం

ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంకను కలిసి వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ నాయకులు, ప్రజలు మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని కోరారు.

ప్రజల కోరికను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నాయకులు

ఫ్యూచర్ సిటీ అభివృద్ధి నేపథ్యంలో మహేశ్వరం మండలంలోని గ్రామాల విలీనానికి సంబంధించిన డిమాండ్‌ను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశంగా నాయకులు తెలిపారు. వివిధ గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చి తమ మద్దతు ప్రకటించారు. ప్రజల సమస్యలు, గ్రామాల అభివృద్ధికి సంబంధించిన అంశాలను వినతిపత్రం ద్వారా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలకు సమగ్ర అభివృద్ధి అవకాశాలు కల్పించాలని, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక గ్రామాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో కూడా గ్రామాల విలీనం, ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రజలతో కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వట్టేలా మల్లేష్ యాదవ్, జేఏసీ ముఖ్య నాయకులు కర్నాటి మనోహర్, జగన్ రెడ్డి, ఐఎన్టీయూసి నియోజకవర్గ అధ్యక్షుడు నడికూడ శివ, శివగంగా దేవాలయ ఛైర్మన్ అల్లే కుమార్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్య, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్ లు దేవేందర్ నాయక్, గోపాల్ నాయక్, యాదగిరి గౌడ్, రాఘవేందర్ రెడ్డి, కూన యాదయ్య, రాజు గొల్లూరి, చెపంగి ప్రవీణ్, కార్యకర్తలు, ఫ్యూచర్ సిటీ జేఏసీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

ఆధ్యాత్మిక కేంద్రంగా బ్రహ్మంగారి గుట్ట

ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

గజ్వేల్: 17 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని బ్రహ్మంగారి గుట్టపై వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పుణ్యాహవచనం,విశ్వకర్మ పరమాత్మకు షోడశోపచార పూజలు, పంచ యజ్ఞగుండాలతో విశ్వకర్మ యజ్ఞాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి,మహామాయ (మమ్మాయి) దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు కొక్కొండ శ్రీనివాస చారి మాట్లాడుతూ బ్రహ్మంగారి గుట్ట ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోందన్నారు.స్వామివారిని దర్శించుకుంటే కోరికలు నెరవేరుతాయనే విశ్వాసంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వస్తున్నారని తెలిపారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి పేర్కొన్నారు.బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ చందన రవీందర్,వైస్ ఛైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగరావు తదితరులు మహోత్సవానికి హాజరై విశ్వకర్మ భగవాన్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.విశ్వకర్మ సంఘానికి తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి రూ.10 వేల విరాళాన్ని అందజేశారు. ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం అందించిన చేతిరెడ్డి లింగారెడ్డిని ఘనంగా సన్మానించారు.ఆలయ నిర్మాణానికి విశ్వకర్మ సంఘం సభ్యులు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని శ్రీనివాస చారి తెలిపారు. ప్రభుత్వం ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి దేవాదాయ శాఖ ద్వారా నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుగ్లోత్ రమేష్, ఇతర కౌన్సిలర్లు,మాజీ మున్సిపల్ ఛైర్మన్ గాడిపల్లి భాస్కర్,బీజేపీ రాష్ట్ర నాయకులు కప్పర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు గడియారం స్వామి చారి,కోశాధికారి గడియారం నాగరాజు చారి,ప్రధాన కార్యదర్శి అరుణోజు లక్ష్మీ నరసింహ చారి, ప్రచార కార్యదర్శి అరుణోజు శ్రీనివాస చారి,మనుమయ సంఘం అధ్యక్షుడు గడియారం వెంకటాచారి, ఉపాధ్యక్షుడు వెంకటేశం చారి,ప్రధాన కార్యదర్శి వితలాచారి,ఆలయ నిర్వాహకులు,విశ్వకర్మ సంఘం సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



దేశంలోనే అగ్రస్థానంలో సంగారెడ్డి మెడికల్ కళాశాల

రెండేళ్లలో అభివృద్ధికి చర్యలు: మంత్రి దామోదర్ రాజనర్సింహ



సంగారెడ్డి, సెప్టెంబరు 17 (ప్రజాకలం): రాబోయే రెండేళ్లలో సంగారెడ్డి మెడికల్ కళాశాలను వైద్య విద్య, వైద్య సేవలు, మౌలిక వసతుల పరంగా దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేలా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. గురువారం మెడికల్ కళాశాల ప్రాంగణంలో హెటిరో ఫౌండేషన్ సహకారంతో రూ.1.50 కోట్లతో ఏర్పాటు చేసిన బాస్కెట్‌బాల్, క్రికెట్, కబడ్డీ కోర్టులు, ఓపెన్ క్రికెట్ గ్రౌండ్‌ను ప్రారం భించారు. అనంతరం విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పాల్గొనాలని మంత్రి సూచించారు. క్రీడలతో శారీరక దృఢత్వం తో పాటు మానసిక ఉల్లాసం, ఏకాగ్రత పెరుగుతాయన్నారు. తెలంగాణలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు ఆధునిక సౌకర్యాలతో ఆసుపత్రుల నిర్మాణం చేపడుతున్నామని, సుమారు రూ.500 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నా యని తెలిపారు. వైద్య విద్య పూర్తయిన అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో సేవలం దించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ సహకారంతో క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. సీఎస్ఆర్ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 700 మంది రోగులకు ఆరు నెలల పాటు నెలకు ఒక కిట్ చొప్పున ఉచితంగా అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పారితోష్ పంకజ్, అధికారులు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య యూత్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో గణపతి ఉత్సవాలు

కుంకుమార్చనలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పద్మాబాయి

గజ్వేల్, సెప్టెంబరు 17 (ప్రజాకలం ప్రతినిధి): గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్



పరిధిలోని 17వ వార్డులో శ్రీ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గురువారం గణనాథుడికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గణపతి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నిమజ్జనం వరకు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో కొనసాగించాలని, నిమజ్జన సమయంలో పోలీసు, విద్యుత్ శాఖ అధికారుల సూచనలు పాటించాలని కోరారు. అనంతరం పద్మాబాయిని నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మఠం సందీప్, దామోదర్‌రెడ్డి, ఐల వేణు, కీల కుమార్, శివశంకర్, సతీష్, సంజయ్, యూత్ సభ్యులు, కాలనీ మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం

రాష్ట్ర కార్యదర్శిగా కళ్యాంకర్ వరుణ్ కుమార్ నియామకం



రంగారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 17,(ప్రజా కలం)

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కళ్యాంకర్ వరుణ్ కుమార్ నియమి తులయ్యారు.రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య (ఆర్. కృష్ణన్న) జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రయాగ అరుణ్ కుమార్ సమక్షంలో ఈ నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ యువజన విభాగం నాయకులు భాస్కర్ ఇతర రాష్ట్ర స్థాయి బీసీ నాయకులు పాల్గొని వరుణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు.బీసీల హక్కుల కోసం, యువత చైతన్యం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా వరుణ్ కుమార్ తెలిపారు. ఆయన నియామకం పట్ల పలువురు బీసీ సంఘం నాయకులు, యువజన నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఫామ్‌హౌస్ భూములపై సీఎం లెక్కలు చెప్పాలి

కాళేశ్వరంపై ఆరోపణలకు ఆధారాలు వెల్లడించాలి: వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, సెప్టెంబరు 17 (ప్రజాకలం ప్రతినిధి): మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో వేర్వేరు లెక్కలు చెబుతున్నారని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. గురువారం గజ్వేల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో వెయ్యి ఎకరాలు ఉన్నాయని ఒకసారి, మరోసారి 67 ఎకరాలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారని తెలిపారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోని సర్వే నంబర్ 325లో 388.10 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారన్న ఆరోపణలు కూడా చేశారని, అయితే ఒక్క సెంటు ప్రభుత్వ భూమిని కూడా కబ్జా చేయలేదని వంటేరు అన్నారు. కేసీఆర్ లక్ష కోట్ల విలువైన భూమిని కబ్జా చేశారన్న ఆరోపణలపై సీఎం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందన్న ఆరోపణలపైనా ఆధారాలు వెల్లడించాలని కోరారు. ప్రాజెక్టు నిర్మాణానికే లక్ష కోట్లు ఖర్చు కాలేదని పేర్కొంటూ.. అవినీతి ఎక్కడ జరిగిందో ప్రజలకు వివరించాలని వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు.



సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విమోచన దినోత్సవమే: ఎన్. రామచంద్రరావు



మల్కాజిగిరి,
సెప్టెంబర్ 17(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి లో సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవ వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మల్కాజిగిరి పటేల్ నగర్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ సారథ్యంలో హైదరాబాద్ సంస్థానం నిజాం పాలన నుంచి విముక్తి పొందిందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను వివోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని గత ప్రభుత్వాలను కోరినా స్పందించలేదని అన్నారు.నిజాం పాలనకు వ్యతిరేకంగా వీర బైరాన్‌వల్లి, వరకాల నహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో జరిగిన పోరాటాలను, ప్రాణత్యాగాలను గుర్తుచేశారు. తెలంగాణకు విముక్తి సాధించేందుకు కృషి చేసిన మహనీయులందరినీ ఈ సందర్భంగా స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

కేంద్ర సహకారంతో సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేందుకు బీజేపీ కృషి చేస్తోందని రామచంద్రరావు తెలిపారు. ఇదే రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు రాజ్యలక్ష్మి శ్రవణ్ బిజెపి నాయకులు బాలచందర్, ఆర్కే శ్రీను,ప్రీతం రామకృష్ణ,వీకే మహేష్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

వలిగొండ సెప్టెంబర్ 17 ప్రజాకలం:మండలం కేంద్రంలోని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ హాజరై పండ్లు పంపిణీ చేశారు.ముందుగా తెలంగాణ



వివోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అధికార కాంగ్రెస్,ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యలను పూర్తిగా పక్కనబెట్టి రాజకీయ వీధి నాటకాలు ఆడుతున్నాయని, ధ్వజమెత్తారు.కేవలం పబ్లిసిటీ మరియు రాజకీయ ప్రయోజనాల కోనమే,ఇరు పార్టీలు నవాల్లు,ప్రతినవాల్లతో స్టంట్లు చేస్తున్నాయని,ఆయన ఆరోపించారు.గత బీఆర్ఎస్ పాలనలో అరాచకాలు, అవినీతి రాజ్యమేలగా,నేటి కాంగ్రెస్ పాలనలోనూ అదే తరహా పాలనా వైఫల్యాలు కొనసాగుతున్నాయని విమర్శించారు.ప్రజాక్షేమాన్ని విస్మరించి,నిత్యం విమర్శలతో కాలయాపన చేస్తున్న ఈ రెండు పార్టీల తీరును చూసి తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి,మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్, రాచకొండ కృష్ణ,బచ్చు శ్రీనివాస్,మైసొల్ల రామ నర్సు,పోలు నాగయ్య,గజ్జెల అమరేందర్,మహేష్, తదితరులు పాల్గొన్నారు

హమారా ప్రసాద్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి.

- రాయపోల్ పోలీస్‌స్టేషన్‌లో దళిత ప్రజా సంఘాల ఫిర్యాదు.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 17.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కించపరిచేలా 'అంబేద్కర్ కల్పిత నాయకుడు' పేరుతో పుస్తకం రచించిన హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని



దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రాయపోల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కె. మానసకు ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ రాజ్యాంగబద్ధ హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. ఆయనపై అభ్యంతరకరంగా పుస్తకం రాయడం, ప్రచారం చేయడం వల్ల దళిత, బహుజన వర్గాల మనోభావాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. హమారా ప్రసాద్‌పై విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, వివాదాస్పద పుస్తకంపై కూడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఉపసర్పంచ్ స్వామి, సొక్కం స్వామి, బాలకృష్ణ, నవీన్, కరుణాకర్, మధుసూదన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కొల్చారంలో ఘనంగా విశ్వకర్మ జయంతి

విశ్వకర్మ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి

విశ్వకర్మల డిమాండ్



మెదక్, సెప్టెంబర్ 17 (ప్రజాకలం ప్రతినిధి) కొల్చారం మండల కేంద్రంలోని స్థానిక కాళికాదేవి ఆలయ ప్రాంగణంలో విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ నందర్భంగా విశ్వకర్మ జెండాను విశ్వకర్మలు ఆవిష్కరించారు. విశ్వకర్మ భగవానుడు భూమి, ఆకాశం, సూర్యచంద్రులు లేని సమయంలో స్వయంభువుగా ఉద్భవించారని విశ్వకర్మలు పేర్కొన్నారు. సృష్టికి అవసరమైన పనిముట్లతో పాటు దేవతలకు నగరాలు, భవనాలు నిర్మించిన ఘనత విశ్వకర్మ భగవానుడికి ఉందని విశ్వకర్మలు తెలిపారు. ద్వారక, హస్తినాపురం, స్వర్ణలోకం, మాయాసభ, ఇంద్ర భవనం వంటి నిర్మాణాలతో విశ్వకర్మకు చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. ఇంతటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన విశ్వకర్మ భగవానుడి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి సెలవు దినంగా ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. గ్రామస్థాయిలో అనేక మంది విశ్వకర్మలు సరైన ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వకర్మలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, 50 సంవత్సరాలు నిండిన విశ్వకర్మలందరికీ పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల ప్రభాకర్ చారి, గ్రామ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, దుర్గపతి చారి, సిరిమామిడి పాండురంగ చారి, సిద్దయ్య చారి, నరసింహ చారి, వీరస్వామి చారి, శ్రీనివాస్ చారి, శివకుమార్ చారి, కరుణాకర చారి, శ్రవణ్ చారి, విశ్వేశ్వర్ చారితో పాటు మహిళలు, విశ్వకర్మలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

వలిగొండ సెప్టెంబర్ 17 ప్రజాకలం:మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త కీర్తీ వెంకటేశం ఇటీవల మరణించడంతో



విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి,మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్,రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్,మైసొల్ల రామ నర్సు,పోలు నాగయ్య,గజ్జెల అమరేందర్,మహేష్,బూత్ అధ్యక్షుడు వెంకట రెడ్డి,నవీన్ రెడ్డి రంజిత్ రెడ్డి,అంబరీష తదితరులు పాల్గొన్నారు

డిజెఎఫ్ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి దామోదర రాజనర్సింహా.

అక్టోబర్ 7న సంగారెడ్డిలో 11వ రాష్ట్ర మహాసభలకు మంత్రి కి ఆహ్వానం.



సంగారెడ్డి ప్రతినిధి
సెప్టెంబర్ 17(ప్రజా కలం):

సంగారెడ్డి: దళిత జర్నలిస్టుల ఫోరం (డిజెఎఫ్) ఆధ్వర్యంలో అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న 11వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను మంత్రి దామోదర రాజనర్సింహా ఆవిష్కరించారు. గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు రామని అశోక్ ఆధ్వర్యంలో నాయ కులు మంత్రిని కలిసి మహాసభలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహా సభల లక్ష్యాలు, నిర్వహణ, డిమాండ్లను మంత్రికి వివరించారు.

పోతిరెడ్డివల్లి ఎక్స్ రోడ్‌లోని పిఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

దళిత జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం కోసం మహాస భల్లో వలు తీర్మానాలు చేయనున్నట్లు నాయకులు పేర్కొన్నారు. దళిత జర్నలిస్టులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, అర్హులందరికీ అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ఉచిత విద్య, కుటుంబ సభ్యులకు పరిమితి లేని వైద్య సదుపాయం, ఉచిత బస్, రైలు పాసులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అభయహస్తం కింద రూ.12 లక్షలు, అకాల మరణం చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, నిరుద్యోగభృతిగా నెలకు రూ.15 వేలు అందించాలని కోరారు. సీనియర్ దళిత జర్నలిస్టులకు నామినేటెడ్ పదవులతో పాటు ప్రెస్ అకాడమీ చైర్మన్, సభ్యులుగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మహాసభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టులు, మేధావులు, ప్రజా సంఘాలు సహకరించాలని డిజెఎఫ్ నాయకులు కోరారు.

ఈ కార్యక్రమంలో డిజెఎఫ్ సలహాదారు మీనంపల్లి కిషన్ రావు, జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న, జిల్లా ఉపాధ్యక్షుడు దానం మోహన్, కోశాధికారి ఎర్రోళ్ల సంపత్ కుమార్, హెచ్. దాసు తదితరులు పాల్గొన్నారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా అధికారులు ఉన్నారు.

మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సుభాష్ నాయక్ నియామకం

పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

పార్టీ అధిష్టానానికి, నాయకులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు కె. సుభాష్ నాయక్

మేడిపల్లి సెప్టెంబర్ 17(ప్రజాకలం న్యూస్)

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా కె.సుభాష్ నాయక్ నియమించబడ్డారుఈ



మేరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ సుభాష్ నాయక్ కు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సుభాష్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని తెలుపుతూ పార్టీ అధిష్టానానికి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మేడిపల్లి డివిజన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి, ప్రజా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని సుభాష్ నాయక్ అన్నారు.


22ఏ భూముల జాబితాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.

రైతులు, భూ యజమానుల సమస్యలు పరిష్కరించాలి.

బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు అనుమాండ్ల రాజిరెడ్డి.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 17.

22ఏ భూముల జాబితాలో ఉన్న భూముల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు అనుమాండ్ల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ 22ఏ జాబితా కారణంగా రైతులు, భూ యజమానులు రిజిస్ట్రేషన్లు, క్రయవిక్రయాలు, బ్యాంకు రుణాల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అర్హత ఉన్న భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం 22ఏ జాబితా నుంచి తొలగించాలని కోరారు. అభ్యంతరాలు, దరఖాస్తులను స్వీకరించి నిర్ణీత సమయంలో పరిష్కరించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. భూ హక్కుల నిర్ధారణ, రికార్డుల పరిశీలనలో పారదర్శకత పాటించి రైతులు, భూ యజమానులకు న్యాయం చేయాలని రాజిరెడ్డి డిమాండ్ చేశారు.



ప్రపంచ వెదురు దినోత్సవాన్ని విజయవంతంగా జరుపుకుందాం - ముషీరాబాద్ వెదురు సంఘం

ముషీరాబాద్, సెప్టెంబర్ 17(ప్రజా కలం ప్రతినిధి)

సెప్టెంబర్ 18 ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వము ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో ప్రపంచ వెదురు వేడుకల కార్యక్రమంలో వెదురు సంఘం నాయకులతో పాటు మహేంద్ర బంధువులు అందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ముషీరాబాద్ నియోజకవర్గం వెదురు సంఘం నాయకులు తెలిపారు. రేషన్ మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ,పుట్టా యాదగిరి,పుట్టా లక్ష్మణ్, కోణా నర్సింగరావు, పలారం నరసింహ,రేషం దుర్గేష్,రేషం స్వామి, పుట్టా శ్రీనివాస్,పాతకోటి గోపాల్,ప్రతాపగిరి వెంకటేష్,పాలారం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



మాజీ కార్పొరేటర్ భర్తపై కాంగ్రెస్ ఫిర్యాదు

మల్కాజిగిరి, సెప్టెంబరు 17 (ప్రజా కలం ప్రతినిధి): మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ గౌతమ్‌నగర్ మాజీ కార్పొరేటర్ భర్త రాము యాదవ్‌పై మల్కాజిగిరి, నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గంతో సంబంధం లేని ఓ హత్య కేసులోని వ్యక్తి గతంలో మైనంపల్లి హనుమంతరావు, అప్పటి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జితో కలిసి ఉన్న ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ మైనంపల్లి ప్రతిష్టకు భంగం కలిగించేలా రాము యాదవ్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గతంలోనూ సంబంధం లేని వ్యక్తిగత, రాజకీయ వ్యవహారాలను మైనంపల్లికి ఆపాదిస్తూ తప్పుడు ప్రచారం చేసినందుకు రాము యాదవ్‌పై కేసులు నమోదైన విషయాన్ని వారు ప్రస్తావించారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తన అనుచరుల ద్వారా పలు కేసుల్లో ఉన్న వ్యక్తులను పార్టీ నాయకులుగా ప్రోత్సహిస్తూ మైనంపల్లి హనుమంతరావుపై దుష్ప్రచారం చేయిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఇలాంటి చర్యలను వెంటనే నిలిపివేయాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటి యాదవ్, బీకే శ్రీనివాస్, ఎన్.ఆర్. ప్రసాద్, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, సంపత్



గౌడ్, వినోద్ యాదవ్, ప్రవీణ్, శ్రీకాంత్, మంద భాస్కర్ మాదిగ, కపిలేశ్వర్, సిరిగిరి రాజు, పార్థసారథి, నరేష్, అరుణ్, చెన్నారెడ్డి, రాఘవన్, యూసుఫ్, రామచందర్, శంకర్, బాల్‌రాజ్, పిట్ల నాగరాజు, ఆశ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

త్యాగాల ఫలితమే నేటి ప్రజాస్వామ్యం

ప్రజాపాలన దినోత్సవం ఘనంగా

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్,
సెప్టెంబర్ 17 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం నాంపల్లి లోని మీడియా అకాడమీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంలో ప్రజా సంఘాలు, రైతాంగం సాగించిన ఉద్యమాలు, పోరాటాలు కీలక పాత్ర పోషించాయని తెలిపారు. నైజాం నిరంకుశ పాలన, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేశారని పేర్కొన్నారు. చర్చల ద్వారా సమస్య పరిష్కారం కాకపోవడంతో 1948 సెప్టెంబరు 13న 'ఆపరేషన్ పోలో' ప్రారంభమై.. భారత సైన్యం హైదరాబాద్ సంస్థానాన్ని మూడు వైపుల నుంచి ముట్టడించిందన్నారు. దీంతో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోవడంతో సెప్టెంబరు 17కు చారిత్రక ప్రాధాన్యం ఏర్పడిందని చెప్పారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ ప్రాంతానికి 1948 సెప్టెంబరు 17న విముక్తి లభించిందని గుర్తుచేశారు. ఈ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు, అనేక ముస్లిం కుటుంబాలు కూడా త్యాగాలు చేశారని తెలిపారు. ఈ చారిత్రక దినాన్ని మత విద్వేషాలకు ఉపయోగించకుండా విముక్తి పోరాటానికి ప్రతీకగా గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించడం శుభ పరిణామమన్నారు. మహాలక్ష్మి పథకం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ తదితర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. భవిష్యత్ నగరంలో పరిశ్రమలు, పట్టణాభివృద్ధి, క్రీడలు, ఫార్మా, ఐటీ రంగాల్లో పెట్టుబడులు, అభివృద్ధి అవకాశాలు పెరుగుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, మేనేజర్ శైలేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ షెడ్‌పై టౌన్ ప్లానింగ్ ఉక్కుపాదం

- ఫిర్యాదు చేసిన వెంటనే రంగంలోకి దిగిన అధికారులు..
- గాయత్రి హిల్స్‌లో అక్రమ షెడ్ కూల్చివేత....
- అక్రమ కట్టడాలపై ఉపేక్షించేది లేదు డిప్యూటీ కమిషనర్ ఏ.శైలజ



మేడ్చల్ /మేడిపల్లి
సెప్టెంబర్ 17 (ప్రజాకలం న్యూస్)

మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని జనవాసాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అనుమతి లేని షెడ్‌పై బోడుప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. గాయత్రి హిల్స్ ప్రధాన రహదారిలో అనుమతి లేకుండా షెడ్ నిర్మాణం జరుగుతుందని అధికారులకు ఫిర్యాదు అందింది. వెంటనే స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాన్ని కూల్చివేశారు.

ఫిర్యాదు అందిన వెంటనే స్పందన

జనవాసాల మధ్య అనుమతి లేని నిర్మాణాలు చేపడితే స్థానికులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండటంతో అధికారులు ఫిర్యాదును పరిశీలించి వెంటనే చర్యలు తీసుకున్నారు. నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించిన అనంతరం షెడ్‌ను తొలగించినట్లు అధికారులు తెలిపారు.

ఇళ్లమధ్య నిర్మాణాలపై నిఘా


కాలనీల్లో అనుమతులు లేకుండా షెడ్‌లు, ఇతర నిర్మాణాలు చేపట్టడం వల్ల రాకపోకలు, పారిశుద్ధ్యం,భద్రత తదితర అంశాల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అనుమతిలేని నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు నిఘా పెట్టినట్లు తెలుస్తోంది.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నారు.

టౌన్ ప్లానింగ్ స్పందన పట్ల స్థానికుల్లో హర్షం

జనవాసాల మధ్య అనుమతి లేని షెడ్‌పై ఫిర్యాదు అందిన వెంటనే అధికారులు స్పందించి కూల్చివేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఇదే తరహాలో బోడుప్పల్ పరిధిలోని ఇతర ప్రాంతాల్లోనూ అనుమతి లేని నిర్మాణాలు, షెడ్‌లను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగితే అనుమతి లేని నిర్మాణాలకు అడ్డుకట్ట పడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు : డిప్యూటీ కమిషనర్ ఏ.శైలజ

బోడుప్పల్ పరిధిలో అనుమతి లేని నిర్మాణాలు, షెడ్‌ల విషయంలో ఎలాంటి ఉపేక్ష ఉండదని డిప్యూటీ కమిషనర్ ఏ.శైలజ హెచ్చరించారు. నిర్మాణదారులు ముందుగా నిబంధనలను, అవసరమైన అనుమతులను పరిశీలించుకుని మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఫిర్యాదులతో సంబంధం లేకుండా అధికారుల పరిశీలనలో గుర్తించిన మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.





సోల్వో ఇండస్ట్రీస్ కు డీఆర్డీవో క్షిపణి సాంకేతికత బదిలీ

కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సమక్షంలో ఒప్పందం...

హైదరాబాద్,సెప్టెంబర్ 17 (ప్రజా కలం)

యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలం, రామలింగంపల్లి గ్రామంలో ఉన్న సోల్వో ఇండస్ట్రీస్ కు అరుదైన ఘనత దక్కింది భారత సైనిక దళాల అవసరాలకు అనుగుణంగా స్వదేశీ పరిజ్ఞానంతో ఆయుధ సంపత్తిని బలోపేతం చేసే దిశగా రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) కీలక అడుగు వేసింది. అత్యాధునిక క్షిపణుల ప్రొపెల్లెంట్ తయారీ సాంకేతికతను ప్రముఖ ప్రైవేట్ సంస్థ 'సోల్వో ఇండస్ట్రీస్'కు అధికారికంగా బదిలీ చేసింది. న్యూఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఈ ఒప్పంద పత్రాలను సోల్వో ఇండస్ట్రీస్ చైర్మన్ ఐలేని జయరాం రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ఐలేని శ్యామ్ సుందర్ రెడ్డి స్వీకరించారు. సోల్వో సంస్థకు పేలుడు పదార్థాల తయారీ రంగంలో ఉన్న సుదీర్ఘ అనుభవం, అత్యాధునిక మౌలిక వసతులు,ఉత్పత్తి సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకున్న డీఆర్డీవో ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్పగించింది. కేంద్ర ప్రభుత్వ 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా జరిగిన ఈ ఒప్పందం ద్వారా దేశీయంగా క్షిపణి ప్రొపెల్లెంట్ల ఉత్పత్తి మరింత వేగవంతం కానుంది. తెలంగాణ కేంద్రంగా ఉత్పత్తి సామర్థ్యం: తెలంగాణ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న సోల్వో ఇండస్ట్రీస్ కు ఎనర్జిటిక్ మెటీరియల్స్, బూస్టర్లు,పారిశ్రామిక పేలుడు పదార్థాల తయారీలో ప్రత్యేక గుర్తింపు ఉంది. అధునాతన సాలిడ్,లిక్విడ్ క్షిపణి ప్రొపెల్లెంట్లను స్థానికంగా ఉత్పత్తి చేయడానికి అవసరమైన ఆధునిక మౌలిక వసతులు,సాంకేతిక పరిజ్ఞానం ఈ సంస్థ సొంతం.ఈ సాంకేతిక బదిలీ ద్వారా దేశీయ ప్రైవేట్ భాగస్వామ్యంతో నాణ్యమైన, అత్యున్నత ప్రమాణాలు కలిగిన రాకెట్ ప్రొపెల్లెంట్లు స్వదేశంలోనే ఉత్పత్తి కానున్నాయి. క్షిపణి కార్యక్రమాలకు ఊతం: భారత క్షిపణి ప్రాజెక్టులకు అవసరమైన ఇంధన సరఫరా గడువు తగ్గడంతో పాటు, విదేశీ సాంకేతికత, దిగుమతులపై ఆధారపడటం గణనీయంగా తగ్గనుంది

గౌతమ్ నగర్ లో నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

మల్కాజిగిరి, సెప్టెంబరు 17 (ప్రజా కలం ప్రతినిధి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ సీనియర్ నాయకుడు ఈసం రాకేష్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మల్లికార్జున స్వామి మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మోదీ ఆయురారోగ్యాలతో దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

అనంతరం శ్రీ దుర్గా ఓల్డ్ ఏజ్ హోమ్‌లో వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులతో కొద్దిసేపు ముచ్చటించి వారి అవసరాలను తెలుసుకున్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా వృద్ధులకు ఆహార పదార్థాలు పంపిణీ చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

-మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బంజారా సమాజ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి

మహేశ్వరం, సెప్టెంబర్ 17 (ప్రజా కలం):

తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి బంజారా ప్రజలకు పరిపాలనలో భాగస్వామ్యం కల్పించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత లిశ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కే దక్కుతుందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

బంజారా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వారి ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని ఆమె తెలిపారు.

కేసీఆర్ ప్రభుత్వం బంజారాలకు చేసిన మేలు:

1. తండాలకు పంచాయతీ హోదా: గతంలో ప్రధాన గ్రామాల పరిధిలో ఉన్న తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మార్చి స్థానిక పాలనలో ప్రత్యక్ష భాగస్వామ్యం కల్పించారు.



2. సంత్ సేవాలాల్ జయంతి అధికారిక నిర్వహణ:

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రకటించి సముచిత గౌరవం కల్పించారు.

3. రిజర్వేషన్ల పెంపు:

విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాల కోసం 6% ఉన్న రిజర్వేషన్లను 10% కి పెంచడం చారిత్రాత్మక నిర్ణయం.

4. బంజారా భవన్ నిర్మాణం:

హైదరాబాద్ బంజారా హిల్స్ లో బంజారా భవన్ ను నిర్మించి ఇవ్వడం. ఇది కేవలం భవనం కాదు, బంజారా చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన ఆత్మగౌరవ కేంద్రం.

బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలు భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరమని, బంజారా సమాజంపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కందుకూరు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్, మహేశ్వరం మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్ , పిఏసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్, లక్ష్మీ నరసింహారెడ్డి, ఎస్టి నాయకులు ఎస్టి మహిళా నాయకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంజారా కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు, మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సింగూర్ కెనాల్ , పెద్దరెడ్డిపేట్ లిఫ్ట్ ఇరిగేషన్

పనులు వేగవంతం చేయాలి

: మంత్రి దామోదర్ రాజనర్సింహా .

సంగారెడ్డి, సెప్టెంబర్ 17(ప్రజా కలం): జిల్లాలో నీటిపారుదల పనులు, వ్యవసాయ రంగానికి నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, సంక్షేమ వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం ,సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత శాఖల అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులు, డ్యామ్‌ల భద్రత, తనిఖీ నివేదికలు, నేషనల్ డ్యామ్ సేఫ్టీ నివేదికలపై సమీక్షించారు. సింగూర్ కెనాల్, పెద్దరెడ్డిపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పంటలు సాగు చేసిన రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా, అలాగే ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

జిల్లాలో తాగునీటి అవసరాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వల వివరాలను ప్రతి వారం నివేదిక రూపంలో సమర్పించాలని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులు డ్యామ్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేసి, భద్రతకు సంబంధించిన అంశాలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలన్నారు.

నీటిపారుదల పనులకు ఇసుక కొరత రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితుల వల్ల ఎదురయ్యే సమస్యలను ముందుగానే అంచనా వేసి జిల్లాలో అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ కొరత తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సాగునీరు, తాగునీరు, నీటి నిల్వలు, చేపట్టిన పనుల పురోగతికి సంబంధించిన అంశాలపై శాఖల వారీగా సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు.



అందోల్ నియోజకవర్గంలో పోస్ట్‌మెట్రిక్ కళాశాల బాలికల వసతిగృహం ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థులకు అవసరమైన అదనపు సౌకర్యాలు, వసతిగృహాల పరిస్థితులను పరిశీలించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు, నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు విద్యావతి, జైభీమ్, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com